# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 29, ఆగష్టు 2025 | 16 పేజీలు




## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

16వ పేజీలో...



# దంచికొట్టిన.. వాన

2 లో..

రహదారులు జలమయం

పొంగిన చెరువులు,కుంటలు

స్తంభించిన ప్రజాజీవనం

అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మంత్రులు తుమ్మల, పొంగులేటి ఆదేశాలు

ఖమ్మం ప్రభాతవార్త, బ్యూరో

రెండు రోజులుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వర్షం దంచి కొట్టింది. ఫలితంగా ప్రజాజీవనం స్తంభించింది. చెరువులు, వాగులు పొంగి పొర్లడంతో రాకపోకలు నిలిచిపోయాయి. సత్తుపల్లి లో ఎన్నడూ కురవనంత 75 మిల్లి మీటర్ల వర్ష పాతం నమోదవ్వడంతోఆప్రాంత ప్రజలు ఇండ్లలో నుంచి బయటకు రాలేక పోయారు. జలాశయాలన్ని నిండుకుండాల తలపిస్తున్నాయి. ఇల్లందు, మణుగూరు, కొయ్యగూడెం, సత్తుపల్లి ఓపెన్ కాస్ట్ గనుల్లో 2 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలిగింది. ఓపెన్ కాస్ట్ గనులో 5.25 లక్షల వేల క్యూబిక్ మీటర్ల మట్టిదిబ్బ పనులకు ఆటంకం ఏర్పడింది. ఖమ్మంను అనుకుని ప్రవహిస్తున్న మున్నేరు నది నిలకడగా ఉంది. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 37 అడుగులకు చేరింది. రాత్రికి మరింతగా

2 లో..



# మణుగూరును వణికిస్తున్న.. సింగరేణి

పెరిగిన పేలుళ్ల తీవ్రతతో భూకంపం పుట్టిస్తున్నారు

ప్రభావితమేకాదు ఊరంతా కంపిస్తుంది

పర్యావరణ పరిరక్షణ అంటే ఇదేనా

మణుగూరు, ప్రభాతవార్త : గత వారం రోజులుగా సింగరేణి కాలరీస్ మణుగూరుఏరియాలో బొగ్గు ఉత్పత్తి కోసం ఉపరితల గనుల్లో మధ్యాహ్నం పూట నిర్వహిస్తున్న పేలుళ్లు మణుగూరును వణికిస్తున్నాయి. పేలుళ్ల తీవ్రత దాటికి భూకంపం వచ్చిందా అన్నంత రీతిలో దాదాపు మణుగూరు పరిసర గ్రామాలు, మణుగూరు పట్టణంలోని ప్రజలంతా వీధుల్లోకి పరుగుపెట్టి భయభ్రాంతులకు గురవుతున్నారు. మధ్యాహ్నం 3.30గంటలు అవుతుందంటే మణుగూరు ప్రజలంతా ప్రాణాలు అరచేతపట్టుకొని బతకాల్సిన పరిస్థితి ఏర్పడింది. రోజురోజుకు పెరుగుతున్న పేలుళ్ల తీవ్రత బొగ్గు ఉత్పత్తికి చాలా ఉపయోగమై ఉండవచ్చు కానీ పరిసర ప్రాంతాల్లో ప్రజలు నివశిస్తున్నారన్న కనీస జ్ఞానం లేకుండా వారిని ఇబ్బందులకు గురిచేసేలా సింగరేణి చేస్తున్న చర్యల మూలంగా సింగరేణి అంటేనే అసహ్యించుకునే పరిస్థితి దాపురించింది.

# ధర్మానికి.. దహన సంస్కారం



2 లో..

## ఆధిభిక్షువుకి మిగిలిన బూడిద

రూ.కోట్ల ఖరీదైన ఆలయ భూములు కైంకర్యం

రామాలింగేశ్వరార్చనకు పైసా లేకుండా దోచారు

ఎండోమెంట్ మొద్దునిద్ర

ఉలుకూ పలుకూ లేని రెవెన్యూ

కలెక్టరేట్ అందుబాటులోనే అంతులేని అవినీతి

చింతకాని మండలంలో దేవుడికి దిక్కెవరు

చింతకాని/ప్రభాతవార్త

చింతకాని మండలంలో ధర్మానికి దహన సంస్కారం చేసేసి., భక్తిప్రపక్తులకు తిలోదకాలొదిలారు. వందనం గ్రామ రామలింగేశ్వరాలయానికి చెందిన 16 ఎకరాల పై చిలుకు భూమిని మటుమాయం చేసి పారేశారు. ఈ పాపాన్ని మూటగట్టుకున్నదెవరో కాదు..,నిర్మొహమాటంగా చెప్పాలంటే.,ఎవరో స్వార్ధపరులు ఈ అమూల్య సంపదను కైంకర్యం చేస్తే మాత్రం, ఈ దారుణాన్ని చూసీ ఏమీ చేయలేక చేతులుముడుచుక్కూర్చున్న పాలనా యంత్రాంగమేగా. ఎండోమెంట్ అపై రెవెన్యూ శాఖలు చేష్టలుడిగి చూస్తుంటే.,వీళ్ళకీ ఆదోపిడీలో వాటాలున్నాయని ప్రతీ ఒక్కరూ సహజంగానే ఆరోపిస్తే అందులో తప్పేముంటుంది. మరి వీళ్ళ ప్రవర్తన అలాంటి అనుమానాలకు తావిస్తున్నది. ఇక్కడి 60వ

## తల్లి, కూతుర్లను కాటేసిన పాము

కూతురు మృతి, తల్లికి సీరియస్

చిన్నపాకలగూడెంలో విషాదం

సత్తుపల్లి ఆగస్టు 28 ప్రభాతవార్త

కుటుంబ సభ్యులు అందరూ కలిసి నేలపైనిద్రిస్తుండగా పాము కాటుకు గురైన సంఘటన సత్తుపల్లి మండలం చిన్నపాకలగూడెం గ్రామంలో గురు వారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం సత్తుపల్లి మండలం చిన్న పాకలగూడం గ్రామానికి చెందిన





# దంచి కొట్టిన వాన

**(మొదటి పేజీ తరువాయి..)**

పెరిగే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్ట్ నిండిపోవడంతో నీళ్లను కిందికి విడుదల చేస్తున్నారు. గురువారం ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ స్కూళ్లకు, కాలేజ్‌లకు సెలవు ప్రకటించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు అనుదీప్ దురిశెట్టి, జితేష్ త్రిపాఠి, ఖమ్మం సిపి సునీల్ దత్, భద్రాద్రి ఎస్పీ రోహిత్ రాజ్ లు వరద ప్రవహిత ప్రాంతాల్లో పర్యటిస్తూ... ప్రమాదకరంగా పొంగుతున్న వాగులు, చెరువుల వద్ద పోలీస్ పహారా ను ఏర్పాటు చేశారు. తీవ్ర వర్ష ప్రభావం ఉన్నందున ప్రజలు ఎవ్వరూ ఇండ్లలో నుంచి బయటకు రావొద్దని వారు సూచించారు. జిల్లాలో 8.9 సెంటిమీటర్ల వర్షపాతం నమోదు కాగా, సత్తుపల్లి మండలంలో 17.5, ఖమ్మం రూరల్ లో 12.6, చింతకాని లో 12.4, కొనిజర్ల లో 12 సెంటిమీటర్ల వర్షం కురిసింది. సత్తుపల్లి లోని రాజీవ్ నగర్ రోడ్డు కు వరద పోటెత్తడంతో రాకపోకలు నిలిపివేశారు. కృష్టరం, యాతాల కుంట గ్రామాల మధ్య వరదల వల్ల రహదారులు మూసివేశారు. అడవిలో నుంచి రోడ్డుపైకి నీరు ఉధృతంగా ప్రవహించడంతో కాకర్లపల్లి రోడ్డు



జలమయమైంది. సత్తుపల్లి సమీపంలోని నేషనల్ హైవే పైన 2 అడుగులపై నీరు ప్రవహిస్తుండటంతో పోలీసులు పహారా కాస్తూ, వాహనాలను నిలిపివేశారు. తల్లడ సమీపంలోని బిల్లుపాడు, రామచంద్ర పురం, వెంగన్నపేట, నూతనకల్లు గ్రామాల మధ్య వాగులు పొంగడంతో రాకపోకలు స్తంభించాయి. ఏన్కూరు మండలం రెపల్లెవాడ, నాచారం గ్రామాల మధ్య పగిడేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. వైరా మండలం హాసనాగుర్తి, ప్రొద్దుటూరు, పాలడుగు, వల్లపురాం గ్రామాల మధ్య... చింతకాని మండలం ఖమ్మం, బోనకల్ రహదారిపై రామకృష్ణ పురం వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. అధికారులు రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే బోనకల్లు మండలం పెద్ద వీరవేల్లి, చిన్న వీరవేల్లి గ్రామాల మధ్య పెద్ద వాగు ఉదృతం గా ప్రవహిస్తోంది. తక్కెళ్ల పాడు, బనిగండ్ల పాడు గ్రామాల మధ్య వాగు ఉధృతికి రాకపోకలు నిలిచిపోయాయి. రఘునాథపాలెం మండలం పాపాటపల్లి, విఆర్ బంజారా గ్రామాల మధ్య ఉన్న బుగ్గవాగు పొంగి ప్రవహిస్తోంది.

**అధికారులు, ఉద్యోగులకు సెలవులు రద్దు : మంత్రులు తుమ్మల, పొంగులేటి**

భారీ వర్షాల నేపథ్యం లో సెలవుల్లో ఉన్న ఉద్యోగులు తక్షణమే తమ విధుల్లో జాయిన్ అవ్వాలని ఎవరికి సెలవులు ఇవ్వొద్దని భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజల ఆస్థి, ప్రాణ నష్టం జరగకుండా చూడాలని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి జిల్లా ల కలెక్టర్ల ను ఆదేశించారు. అలాగే చెరువులు, వాగులకు గండ్లు పడే ప్రమాదం ఉన్నందున జిల్లా నీటిపారుదల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని మంత్రులు సూచించారు.

# ధర్మానికి దహన సంస్కారం

**(మొదటి పేజీ తరువాయి..)**

సర్వే నెంబర్‌లో మొత్తం (పూరా విస్తీర్ణం) 16ఎకరాల 1 కుంటగా ఉండగా, ఇదంతా స్థానిక రామలింగేశ్వరాలయానిదని రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభాతవార్త సేకరించిన వివరాల ప్రకారం 1950 దశకం నుంచీ నిన్నమొన్నటి దాకా కూడా ఈ భూమి ఎండోమెంట్ యాజమాన్యంలోనే ఉన్నట్లు ధృవపడుతున్నది. ఇందులో సందేహం లేదు. ఈ విషయాన్ని రెవెన్యూవాళ్ళే ఒప్పుకున్నారు. మరి అలాంటప్పుడు ఈ 60 వ రెవెన్యూ సర్వే నెంబర్‌లో ప్రస్తుత ఆన్‌లైన్ పహాణీ (భూభారతి వెబ్‌సైట్) విస్తుపోయే నిజాలు వెల్లడిస్తున్నది. ఇది మొత్తం 10 సబ్‌డివిజన్లుగా విభజించినట్లు ఈ సైట్ చూపించింది. ఏడెనిమిది మంది వ్యక్తులను ఇందులో పట్టాదార్లుగా చూపించారు. ఆవిధంగా ఈ 10 సబ్‌డివిజన్లలోని మొత్తం విస్తీర్ణాన్ని కూడితే గరిష్ఠంగా 13 ఎకరాల చిల్లర మాత్రమే కనిపిస్తుంది. మరి తత్తిమా 3ఎకరాలు ఎటుపోయిందనేది గందరగోళం. ఎందుకంటే 1950 నుంచీ ఈ 60 వ సర్వే నెంబర్‌లో 16.1ఎకరం ఆలయ భూమికి కేటాయించబడిందని చెప్పారు. మరి 13 ఎకరాలకే లెక్క తేలింది. సరే ఈ లెక్క సరయిందా కాదా అనేది మరో ప్రధాన అంశమే అయినప్పటికీ., మిగిలిన 3 ఎకరాల విస్తీర్ణాన్ని కూడా ఆన్‌లైన్ పహణీలో "దేవాలయ భూమిగా" పొందుపరచకపోవడం వెనుక ఆంతర్యమేంటో తెలియదు. దీన్ని కాసేపు పక్కన పెడితే అసలు ఎండోమెంట్ యాజమానిగా ఉన్న ఆస్థి ప్రైవేటు వ్యక్తుల చేతికి ఎలా వెళ్ళింది, ఎప్పుడు వెళ్ళింది, అనే కోణంలో విశ్లేషించినప్పుడు, ప్రభుత్వ శాఖల చేతగానితనం బయటపడుతుంది. సర్వే నెంబర్: 60 లో రామలింగేశ్వరాలయానికి 16.01 ఎకరం భూమి ఉన్నదని రెవెన్యూ వాళ్ళే రికార్డు జారీ చేశారు. ఈ ఆస్తి మాత్రం దేవుడి ఖాతాలో కాకుండా ఎవరెవరో పట్టాదారులుగా కొనసాగుతున్నారు. దీన్ని బట్టి చూస్తే రెవెన్యూ వాళ్ళు ఇచ్చిన సమాచారమైనా తప్పయి ఉండాలి, లేదా ఇది నిజమైనప్పుడు ఆ ప్రైవేటు వ్యక్తుల దురాక్రమణ అయినా కావాలి. ఈ రెంటిలో ఏదో ఒకటి జరిగిందనేది కాదనలేని సత్యం. ఒకవేళ ఆలయ భూమి కాకపోతే., దాన్ని లింగేశ్వరుని దేనని రెవెన్యూ వాళ్ళు ఎలా ధృవీకరిస్తారు. ధృవీకరించారు కాబట్టి ప్రైవేటు వ్యక్తులు దౌర్జన్యంగా దీన్ని కబ్జా చేశారనే అనుకోవాలి. మరి అలాంటప్పుడు దేవుళ్ళ ఆస్తులు దోపిడీకి గురవుతుంటే ప్రభుత్వ శాఖలు ఎందుకు కళ్ళు మూసుకున్నట్లు. ఖచ్చితంగా సమాదానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. ఇదిప్పుడు కోట్లల్లో పలుకుతు న్నది. రియలెస్టేట్ వ్యాపారం జోరందుకుంది. కనకవర్షం కురుస్తున్నది. ఖమ్మం కలెక్టరేట్‌కి అందుజాపుల్లోనే ఉన్న ఈ అత్యంత విలువైన ఆస్తినే ప్రభుత్వం కాపాడలేకపోతే ఇక విలువేముంది. పైగా ఇక్కడ మరో గమనించాల్సిన అంశం ఉన్నది. ఒకే వ్యక్తి పేరుతో సర్వే నెంబర్: 60 లోనూ, 61 లోనూ పట్టా భూమి ఉన్నట్లుగా రికార్డులు చెబుతున్నాయి. ఐతే 60లోని ఈ వ్యక్తిది నిజంగా పట్టాభూమే అయి ఉంటే., మరి పక్కనేగల సర్వే నెంబర్ : 61 మొత్తం సర్కార్ భూమిగా చెబుతున్నారు. ఒక సర్వే నెంబర్‌లో పట్టాదారుడిగా ఉన్న వారికి సర్కారీ భూమిలోనూ భూమిలేని నిరుపేద కోటాలో ఏవిధంగా ఎసైన్డ్ పట్టా ఇస్తారో అంతా విచిత్రంగా ఉన్నది. భూభారతి వెబ్‌సైట్ వివరాల ప్రకారం పరిశీలిస్తే ఈ రెండు సర్వే నెంబర్లలోని ఎంట్రీలు చాలా భాగోతాలను వీధినపెట్టేలాగానే ఉన్నాయి. రేపటినుంచీ ఈ వివరాలన్నింటినీ సీరియల్‌గా అందించడం జరుగుతుంది.

# పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు సన్మానం

**రుద్రంపూర్, ఆగస్టు 28 – ప్రభాతవార్త:**
సుజాతానగర్ మండలం గరీబుపేట జిల్లా పరిషత్ స్కూల్ లో ప్రధానోపాధ్యాయురాలు లీలా రామ్‌దాస్ అద్వర్యంలో జహంగీర్ అధ్యక్షతన వివిధ స్కూల్‌లో 35 సంవత్సరాలనుండి విద్యా బోధన చేస్తున్న ఫిజికల్ సైన్స్ టీచర్ కామిశెట్టి ప్రసాద్ రావు పదవి విరమణ కార్యక్రమంలో రజాక్ పాల్గొని వారు చేసిన విశిష్ట సేవను గుర్తు చేసుకున్నారు. ప్రసాదరావు పనిచేసిన అన్నీ చోట్ల, పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల అభివృద్ధి కి ఎంతో కృషి చేసారు అని తేలిపారు. ఉపాధ్యాయ సంఘంలో కుడా క్రియాశీల పాత్ర పోషించారు అని తేలిపి, వారిని శాలువాతో సన్మానించారు. ఏఐటీయూసీ నాయకులు పోషం శ్రీనివాస్, గుడివాడ సీతారామరాజు, మాజీ ఎంపీటీసీ భద్రం,




మండల ఓబీసీ అధ్యక్షులు కసనబోయిన లక్ష్మణ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బీరెల్లి భద్రం, లింగామల్లు, తిరుపతి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కసనబోయిన రామ్మూర్తి, కళ్యాణ్, వెంకటేష్, గ్రామస్థులు, ఉపాధ్యయిని ఉపాధ్యయులు పాల్గొన్నారు,

# మణుగూరును వణికిస్తున్న సింగరేణి

**(మొదటి పేజీ తరువాయి..)**

గురువారం మధ్యాహ్నం సమయంలో సింగరేణి సంస్థ మణుగూరు ఓసీ, ఓసీ–2 గనుల్లో జరిపిన పేలుళ్ల దాటికి మణుగూరు, రాజుపేట, బాపనకుంట, శేషగిరినగర్, భగత్‌సింగ్‌నగర్‌లలో భవనాలన్నీ ఊగిపోయాయి. ఇండ్లలో పనులు చేసుకుంటున్నవారు, విశ్రాంతి తీసుకుంటున్నవారు పేలుళ్ల శబ్దాలకు భయపడిపోయి బయటికి పరుగులుతీశారు. ఇండ్లలో ఉన్న బరువైన వస్తువులు కూడా ఊగిపోయాయి. ఈ పరిస్థితి పట్టణంలోని ఓసీ ప్రభావితం లేనటువంటి మిగిలిన ప్రాంతాల్లో కూడా ఉండడంతో ప్రజలంతా అయోమయానికి గురయ్యారు. సిస్మిక్‌జోన్–3లో మణుగూరు ప్రాంతం ఉన్నట్లుగా అంచనాలు చెబుతున్నప్పటికీ భవిష్యత్తులో మణుగూరు ప్రాంతంలో భూకంపం వస్తుందో రాదో తెలియదుకానీ సింగరేణి సంస్థ మాత్రం కృత్రిమంగా తమ ఉత్పత్తి లక్ష్యాల కోసం మణుగూరులో భూకంపం పుట్టిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. ఉండాలో వెళ్లిపోవాలో అర్థంకాని పరిస్థితుల్లో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభావిత ప్రాంత పరిస్థితులను అంచనావేసే సింగరేణిలో పేలుళ్లు నిర్వహిస్తున్నామని వాటి ప్రభావ తీవ్రతను చాలా తగ్గిస్తున్నామని పదే పదే వల్లెవేస్తున్న సింగరేణి సంస్థ తీవ్రత పెంచుకుంటూ పరోక్షంగా ఈ ప్రాంతంలో ఉండడం క్షేమం కాదు అన్న సంకేతాలను మణుగూరు ప్రజలకు అందిస్తుంది. ఓసీల ప్రారంభం కోసం నిర్వహిస్తున్న పర్యావరణ ప్రజాభిప్రాయసేకరణ సందర్భంగా తయారుచేస్తున్న నివేధికలన్నీ ఆయా సంస్థ అనుమతుల కోసం కృత్రిమంగా తయారుచేస్తున్నాయే తప్ప వాస్తవ పరిస్థితులు అందుకు పూర్తిగా భిన్నంగా ఉండడం మూలంగా ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యను నిరూపించడానికి ప్రత్యేక అవకాశాలు లేక తప్పని పరిస్థితుల్లో భరిస్తూ వస్తున్నారు. సింగరేణి చర్యలపట్ల మరోసారి పర్యావరణ శాఖ ప్రత్యేక సర్వే జరిపి పేలుళ్ల తీవ్రతను అంచనావేయడంతో పాటు పర్యావరణ సమతుల్యం సింగరేణి మూలంగా దెబ్బతింటున్న తీరును అంచనా వేయాలని స్థానికులు కోరుతున్నారు. ఏది ఏమైనప్పటికీ సింగరేణి సృష్టిస్తున్న కృత్రిమ భూకంపాలను నివారించే దిశగా ఆలోచన చేయకపోతే ఆందోళన తప్పదని, భవిష్యత్తు ప్రాజెక్టు సంగతి దేవుడెరుగు ఉన్న ప్రాజెక్టులపై కూడా కేసులు వేస్తామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# తల్లి కూతుర్లును కాటేసిన పాము

**(మొదటి పేజీ తరువాయి..)**

గౌరి గోపి మోనిక తమ పిల్లలతో కలిసి ఇంట్లో నేలపై నిద్రిస్తుండగా కట్లపాము ఇంట్లోకి ప్రవేశించి తల్లి మోనిక ఆమె పక్కనే ఉన్న కూతురు లోహితను కాటు వేసింది. గమనించిన కుటుంబ సభ్యులు కట్ల పామును చంపటం జరిగింది. అనంతరం 108 ద్వారా సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తల్లి కూతుర్ని చికిత్స నిమిత్తం పంపగా కూతురు లోహిత (5) చికిత్స పొందుతూ మృతి చెందటం జరిగింది. తల్లి మోనిక పరిస్థితి కూడా విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆస్పత్రికి కుటుంబీకులు తరలించారు. పాముకాటు కు గురై కూతురు మృతి చెందటం తల్లి పరిస్థితి విషమంగా ఉంటంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్...సత్తుపల్లి మండలం చిన్న పాకాలగూడెం గ్రామంలో పాముకాటు గురైన విషయం తెలుసుకొని స్వగృహానికి వెళ్లిచిన్నారి లోహిత మృతదేహానికి నివాళులర్పించిన మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్. అనంతరం ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఆయనతో తోపాటు హరికృష్ణారెడ్డి, అద్దంకి అనిల్, చాంద్ పాషా, దుగ్గిరాల రవి, షేక్ ఖాసీం తదితరులు హాజరై సంతాపం వ్యక్తం చేశారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేందర్**

**కొత్తగూడెం లీగల్, ఆగస్టు 28 – ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్‌లో సెప్టెంబర్ 13వ తారీకు జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్) రాజీ చేసుకోవచ్చని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, సివిల్ కేసులు, చీటింగ్ కేసులు, చిట్ ఫన్డ్ కేసులు, భూతగాదాలుకు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు, ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, కుటుంబ తగాదాలు, బ్యాంకు లావాదేవీల కేసులు, టెలిఫోన్ బకాయిల కేసులు , కొట్టుకున్న కేసులు, సైబర్ క్రైమ్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు ఈ లోకదాలత్‌లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కాలసాని నరసయ్య మృతి తీరని లోటు

అఖిల భారత యాదవ

మహాసభ జిల్లా నేతలు

**కామేపల్లి,ఆగస్టు 28 ప్రభాత వార్త:**

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన కాలసాని నరసయ్య యాదవ్ మృతి తీరని లోటు అని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా నాయకులు అన్నారు.గురువారం నిర్వహించిన నరసయ్య దశదిన కర్మ కార్యక్రమంలో వారు పాల్గొని నరసయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.నరసయ్య సేవలు మరువ లేనివని అన్నారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. అధైర్య పడద్దని తాము అండగా ఉంటామని



పేర్కొన్నారు.కాలసాని నర్స య్య యాదవ్ దశదిన కర్మలో డిసిసిబి డైరెక్టర్,ఖమ్మం అఖిల భారత యాదవ మహాసభ గౌర అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్,అఖిల భారత యాద వ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నర్సయ్య యాదవ్,యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, ఖమ్మం కార్పొరేటర్ మలిదు వేంకటేశ్వర్లు యాదవ్, బిఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు కదారి వెంకట్ యాదవ్,సొసైటి డైరెక్టర్ దేగల ఉపేందర్ యాదవ్,మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వర రావు,కొత్తగూడెం డివిజన్ 14, 15వ సీనియర్ నాయకులు మొర్రి మేకల కోటయ్య, యాదవ్,ఇమ్మడి రామనాథం, వాకదని కోటేశ్వరరావు,వాక దాని వలరాజు,బిఆర్ యస్ పార్టీ మండల నాయకులు పల్లపాటి ఉపేందర్ యాదవ్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోత్ గబ్రు నాయక్, తదితరులు పాల్గొని నరసయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.




## ఇసుక లారీ పట్టివేత

ఇద్దరిపై కేసు నమోదు

**తల్లాడ, ఆగస్టు 28, ప్రభాతవార్త**



ఆంధ్రా ప్రాంతం నుంచి అక్రమంగా లారీలో ఇసుక తరలిస్తుండగా తల్లాడ ఎస్సై ఎన్. వెంకటకృష్ణ లారీను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. గురువారం తెల్లవారు ఝాము నుంచి ఏపి 27 పిజడ్ 1265 నంబరుగల లారీ మిట్టపల్లి చేరుకోగా పోలీస్‌లు డ్రైవర్‌ను పెనుగొండ ఉపేందర్‌ను యజమాని బండారు చెన్నారావులపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

**కామేపల్లి, ఆగస్టు 28 ప్రభాత వార్త :**



రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలం మర్రిగూడెం గ్రామం వద్ద గురు వారం చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. రఘునాథపాలెం మండలం వంగిడి గ్రామానికి చెంది బానోతు రవి మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తూ ఎదురుగా వస్తున్న వాహనం ను తప్పించపోయి అదుపు తప్పి ఫల్టీ కొట్టడంతో గాయపడ్డాడు. గాయపడిన అతనిని చికిత్స నిమిత్తం స్థానికులు 108లో ఖమ్మం వైద్యశాలకు తరలించారు.

## కొత్త లింగాల లో ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటన

గణపతి మండపాల వద్ద ప్రత్యేక పూజలు

కేజీబీవీలో నూతన భవన నిర్మాణాలకు శంకుస్థాపన

పండితాపురం గ్రామ లబ్ధిదారులకు

ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు అందజేత

**కామేపల్లి, ఆగస్టు 28 ప్రభాత వార్త:**



కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలో గణపతి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.పాత లింగాలలోని కామేపల్లి కస్తూ రిబా గాంధీ బాలికల విద్యాల యంలో నూతన అదనపు భవన నిర్మాణాలకు శంకుస్థాప న చేశారు.రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి నివాస గృహంలో పండి తాపురం గ్రామ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు అందజేశారు.కామేపల్లి రైతు వేదికలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహా రెడ్డి,మార్కెట్ కమిటి డైరెక్టర్ మాళోత్ బావుసింగ్,సొసైటి చైర్మెన్ లు పుచ్చకాయల వీరభద్రం,ధనియాకుల హనుమంతరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాల పాటి సత్యనారాయణ, సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ మాళోత్ సరిరాం నాయక్,డి.రామక్రిష్ణ,వి.సైదులు,ఉపేందర్,బాబు,మద్దిన్ని రమేష్ బాబు,చల్ల మల్లయ్య, ఇట్టా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ వేడుకలు

**దుగ్గొండి, ఆగస్టు 28, ప్రభాతవార్త**

మండలంలోని వివిధ గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలను బుదవారం ఘనంగా నిర్వహించారు. గృహాలను శుభ్రం చేసుకొని చిన్నా పెద్దా తలంటు స్నానాలు చేసి కొత్తబట్టలు ధరించి తీపి పాయసం చేసుకుంటారు. మండపాల వద్ద విఘ్నేశ్వరున్ని ప్రతిష్టించి వినాయక చవితి సందర్భంగా మండల కేంద్రం ముద్దునూరు నాచినపల్లి, కేశవపురం, తిమ్మంపేట, గిర్నిబావి, తొగర్రాయి, మల్లంపల్లి, మందపల్లి, అడవిరంగాపురం గ్రామాల్లో ఘనంగా మండల కమిటీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, గణపతి కమిటీ అధ్యక్షులు రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు సతీష్, సురేష్, అమ్మ తరుణ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడు జడలకు పలువురు నాయకుల నివాళి

**కారేపల్లి, ప్రభాతవార్త ఆగస్టు 28:**



ఖమ్మం జిల్లా కారేపల్లి మండల కేంద్రానికి చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జడల వెంకటేశ్వర్లు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. కారేపల్లి మండల కేంద్రంలో గురువారం జరిగిన జడల వెంకటేశ్వర్లు సంతాప సభలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్, ఉద్యమకారుడు దిండిగాల రాజేందర్,వైరా నియోజకవర్గ నాయకుడు లకావత్ గిరిబాబు తో పాటు పలు పార్టీలకు చెందిన నాయకులు హాజరై జడల వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూల మాలలేసి,అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులతోపాటు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## పెన్షన్‌లు వెంటనే పెంచాలి

లేదంటే ప్రభుత్వంతో యుద్ధం తప్పదు.

ఖమ్మం జిల్లా ఇంచార్జ్ కందికట్ల విజయ మాదిగ

**చింతకాని ప్రభాతవార్త**

వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు వెంటనే పెన్షన్ పెంచాలనే డిమాండ్తో ఈనెల 30న బోనకల్ ఎస్సార్ ఫంక్షన్ హాల్లో జరుగు సన్నాహక సదస్సు కు ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ గారు వస్తున్నందున ప్రతి ఒక్కరూ పాల్గొనాలని అలాగే సెప్టెంబర్ 9న హైదరాబాద్ లో జరిగే మహా గర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీంద్ర మండల అధ్యక్షుడు చెర్ర ఉపేందర్ ప్రచార కార్యదర్శి కుక్కల దిలీప్ మరియు వికలాంగులు వృద్ధులు వితంతువులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కనకయ్యకు సమస్యలను విన్నవించిన పంచాయతీ కార్యదర్శులు

**కామేపల్లి, ఆగస్టు 28 ప్రభాత వార్త:**



గ్రామ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కామేపల్లి మండలానికి చెందిన పంచాయతీ కార్యదర్శులు కోరారు.గురువారం వారు కామేపల్లి రైతు వేదికలో సమీక్ష నిర్వహించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకి వివరించారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు ఎండి ఫజిల్, ఉపాధ్యక్షులు అనిత, ప్రధాన కార్యదర్శి రామ్ లాల్, సహాయ కార్యదర్శి నాగేంద్ర బాబు, కోశాధికారి విక్రమ్, వసంత,పంచాయతీ కార్యదర్శులు నరసింహ, ఎం. వెంకటేశ్వర్లు,నాగలక్ష్మి క, వత్సవాయి రవికుమార్ పాల్గొన్నారు.

## కామేపల్లిలో ఘనంగా గణేష్ ఉత్సవాలు

**కామేపల్లి,ఆగస్టు 28 ప్రభాత వార్త:**

కామేపల్లి ఎంపీ సెంటర్ లో వినాయక చవితి వేడుకలు భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యా యి.ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు కలిసి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించా రు.కుడుములు,ఉండ్రాళ్ల వంటి నైవేద్యాలను గణనాథు డికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో మహంకాళి రామనరసింహం, మహంకాళి వినయ్,గొట్టుపర్తి శివాజీ, కోటగిరి రాము, నాగు బండి హనుమంతరావు,ఆర్ఎంపి బి.నరసింహారావు, నాగు బండి సాయి, మాజీ సర్పంచ్ అజ్మీర హరినాయక్, దమ్మాలపాటి శివాజీ, బండి శ్రీనివాసరావు, గాదె నాగయ్య,కేశగాని నాగయ్య,ఖాజా, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, అవధూతేంద్ర భక్తమండలి సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండపాల్లో కొలువు దీరిన గణనాధుడు

**-గణనాధుడికి భక్తుల ఘననీరాజనం**
**-అనుమతుల నడుమ విగ్రహాల ఏర్పాటు**
**-ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని పోలీసు శాఖ ఆజ్ఞలు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : శివపార్వతుల ప్రథమ తనయుడు విఘ్నాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడు, కోరిన కోర్కెలు తీర్చే గణనాధుడు భక్తుల మధ్యకు విచ్చేసారు. బుధవారం వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాచలం పట్టణంలోని వాడవాడల్లో, చుట్టుపక్కల గ్రామాల్లో ఉత్సవ కమిటీలను ఏర్పాటు చేసుకుని నవరాత్రులను ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునేందుకు కంకణబద్ధులు అయ్యారు. విఘ్నేశ్వరుడిని కొలువు దీరేందుకు ఏర్పాటు చేసిన మండపాలను పోటాపోటీగా ఆకర్షణీయంగా అలంకరించారు. ముందుగా స్వామి వారికి విగ్రహాల తయారీ కేంద్రం నుంచి ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్లలో మండపాల వద్దకు తీసుకుని వచ్చారు. తమ వద్దకు వచ్చిన స్వామి వారికి మహిళలు హారతులు ఇచ్చి, గుమ్మడికాయలతో దిష్టితీసి నీరాజనం పలికారు. స్వామి వారిని ట్రాక్టర్లలో నుంచి జై బోలో గణేష్ మహరాజ్ కీ జై అంటూ స్వామి వారిని మండపాల్లో ఆశీనులను చేశారు. విగ్రహదాతలు, కమిటీ నిర్వహక అధ్యక్షులు, తదితర దంపతులు పీతలపై కూర్చొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అర్చకస్వాములు గణనాధుని జీవిత ప్రాశస్త్యాన్ని భక్తులకు వివరింపజేశారు. అనంతరం కమిటీ సభ్యులు, భక్తుల గోత్రనామాలపై ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులందరూ స్వామి వారికి ప్రత్యేకమైన ఉండ్రాళ్ళు, పులిహోర తదితర ప్రసాదాలను స్వామి వారికి నివేదించారు. మండపాల వద్ద కమిటీ నిర్వహక సభ్యులు అర్చకస్వాములచే రోజుకో కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తున్నారు.





**ప్రశాంతంగా వేడుకలను నిర్వహించుకోవాలని పోలీసుశాఖ ఆజ్ఞలు**

గణపతి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా పోలీసు యంత్రాంగం పలు నిబంధనలు విధించారు. వినాయక విగ్రహాల ఏర్పాటుకు, మండపాల నిర్మాణానికి పోలీసు శాఖ అనుమతులు తీసుకోవాలని, ఉత్సవ అందుబాటులో ఉండాలని, అనుమతులు లేకుండా మండపాలను ఏర్పాటు చేయకూడదని, బాణాసంచా కాల్చేందుకు, డీజేలు ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి లేదని సూచించారు. పట్టణంలో, పట్టణ శివారులో, ఏ ఏ కాలనీల్లో ఎన్ని మండపాలు ఏర్పాటు చేశారనే అంశంపై ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, సీ.ఐ నాగరాజు తగిన జాబితా రూపొందించారు. పట్టణ వ్యాప్తంగా సుమారు 70 మండపాలను ఏర్పాటు చేశారనే అంచనాకు వచ్చారు. కమిటీ సభ్యులందరికి పిలిచి పలు సూచనలు చేశారు. అదేవిధంగా చివరి కార్యక్రమమైన నిమజ్జన ఏర్పాట్లపై నిమగ్నమై ఉన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట ఏర్పాట్లు గావిస్తున్నారు.

# ప్రజా సంక్షేమం అభివృద్ధి దేశానికి తెలంగాణ రాష్ట్రం దిక్సూచి

**-పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**

బూర్గంపహాడ్, ఆగస్టు 29, ప్రభాతవార్త: ప్రజా సంక్షేమం అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సూచిక మారిందని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గం పహాడ్ మండలంలోని సారపాక, కోయగూడెం తాళ్లగుమ్మూరు గ్రామపంచాయతీలలో సుమారు 75 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. సుందరయ్య నగర్ లో అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో సాధ్యం అవుతుందని అన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ



పథకం చేరుతుందని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అభివృద్ధి పథంలో రాష్ట్రం ముందుకు వెళ్తుందని అన్నారు. నకిర పేటలో స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే మండలంలోని దాదాపు అన్ని గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఇంకా మిగిలి ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేయిస్తానని నియోజకవర్గ అభివృద్ధికి ఆదర్శంగా ఉండాలని కృషి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కెఆర్ కెవి ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ చారి, సిడిపిఓ రేవతి, మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ మహమూద్ ఖాన్, పినపాక నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, భజన ప్రసాద్, జిల్లా నాయకులు చల్ల వెంకటనారాయణ, సోషల్ మీడియా నియోజకవర్గ కోఆర్డినేటర్ దునుకు రాము, బూర్గంపహా టౌన్ అధ్యక్షులు మంద నాగరాజు, బాదం మణికంఠ రెడ్డి, చంటి, రహీంఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా వినయకచవితి పర్వదిన వేడుకలు

**-ముఖ్యఅతిథిగా హాజరైన పొదెం, పట్టణ సిఐ,ఎస్ఐలు**

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త : భద్రాచలం పట్టణ శివారులోని ఎటపాక కాలనీలో స్టోర్ లైన్‌లో బుధవారం వినయకచవితి పర్వదిన వేడుకలు నేత్రపర్వంగా మొదలయ్యాయి. గణపతి మండప నిర్వహక సభ్యులు ఏర్పాటు చేసిన మండపం ఆకర్షణీయంగా నిలిచింది. ముందుగా గణపతి ప్రతిష్ట మహోత్సవ పూజ, భక్తులను





గోత్రనామార్చన, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకుల మంత్రోచ్ఛరణలకు భక్తుల తన్మయత్వంతో పులకరించిపోయారు. తదుపరి మహాగణపతి జీవిత ప్రాశస్త్యాన్ని వివరించారు. భక్తులు తీసుకు వచ్చిన ప్రసాదాలను స్వామివారికి నివేదన చేశారు. అనంతరం భక్తులు స్వామివారిని సేవించి తరించారు.

**-ముఖ్యఅతిథిగా హాజరైన పొదెం, పట్టణ సిఐ,ఎస్ఐలు**

ఈ క్రమంలో మండపంలో కొలువు దీరిన గణనాధుడిని రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, భద్రాచలం పట్టణ సీఐ ఎం.నాగరాజు, ఎస్సైలు సతీష్, రామకృష్ణ, ప్రముఖ వ్యాపారవేత్త భూక్య బాల్య, లయన్స్ క్లబ్ జటాయు భద్రాచలం అధ్యక్షుడు నక్క వెంకన్న, కార్యదర్శి బానోత్ రాముడులు దర్శించుకున్నారు. మండపం వద్దకు చేరుకున్న వీరికి కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యాదా ఆదిత్య, భూక్యా కిరణ్, ఆకిశెట్టి రాము, కురినాల నాగేంద్ర, సంతపూరి శ్రీను, కొరకాసు ఫణీంద్ర, మోత్కూరు శ్యామ్, మేకల వెంకటేశ్వర్లు, సంగం బాలు, సూదిరెడ్డి చంద్రశేఖరరెడ్డి, పుట్టి దామోదరం, సంతపురి వెంకట్ (నాని ), యేర్రంశెట్టి నవీన్, సంగం రాము, దార్ల బాలరాజు, బానోతు జయంత్, సొల్లేటి శ్రీశ్రీ, మోత్కూరు సాయి, భూక్య గోపి, పెద్దినేని పవన్, దార్ల రాము తదితరులు పాల్గొన్నారు.




# ఉచిత కంటి శస్త్ర చికిత్సా శిబిరం విజయవంతం

**-ముఖ్య అతిథిగా హాజరైన రామాలయ ఈవో రమాదేవి**

భద్రాచలం, ప్రభాతవార్త :



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం, లయన్స్ క్లబ్ జటావు, వికాన తరంగిణి, ఎన్.ఆర్.ఐ. వాసవి అసోసియేషన్ యుఎస్ఏ వార్ల అధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ బృందం నిర్వహించిన ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరములు విజయవంతమయ్యాయి. ఇందులో భాగంగా గురువారం మూడవ బ్యాక్ లో 41 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించేందుకు సికింద్రాబాద్లోని పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించు కార్యక్రమాన్ని భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... భద్రాచలం గిరిజన ప్రాంతంలో కంటి చూపు తక్కువతో చాలా మంది బాధపడుతున్న వారికి స్వచ్ఛంద సంస్థల సేవలను అభినందించారు. ఈ శిబిరములో మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థుల పాత్రను అభినందిస్తూ, నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైనవని, నర్సింగ్ విద్యార్థినులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం రెడ్‌క్రాస్ డిస్ట్రిక్ కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ .. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ,ప్రాజెక్టు ఆఫీసర్ ఐటిడిఏ భద్రాచలం బి.రాహుల్ సహాయ సహకారాలతో ఈ శిబిరములు నిర్వహించగలుగుతున్నామని, వారికి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో 600 మంది కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారని, ప్రతి బ్యాచ్లో 41 మంది చొప్పున 15 బ్యాచ్లుగా కంటి ఆపరేషన్ల కొరకు హైదరాబాద్ లోని పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించు కార్యక్రమం చేపడుతూ మూడవ బ్యాచ్‌గా 41 మందిని ఆపరేషన్ నిమిత్తం పుష్పగిరి కంటి ఆసుపత్రికి సికింద్రాబాద్‌కు తరలించినట్లు డా.ఎస్.ఎల్.కాంతారావు తెలిపారు. ఈ లయన్, వై. సూర్యనారాయణ, కమలా రాజశేఖర్, లయన్ పల్లంటి దేశప్ప, డా.భాను ప్రసాద్, జి.రాజారెడ్డి, జి. సంజీవరావు, ఆదినారాయణ, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అదనపు ఆదాయం ఉపాధి అవకాశాలు పెంచేలా మోడల్ డెమో ఫామ్

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

బూర్గంపహాడ్ ,ఆగస్టు 29, ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ప్రజలకు అదనపు ఆదాయం, ఉపాధి అవకాశాలు పెంచేలా మోడల్ డెమో ఫామ్ ను రూపొందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామపంచాయతీలోని కెనాల్ పక్కన ఉన్న నీటిపారుదల శాఖ భూమిలో నూతనంగా ఏర్పాటు చేయు మోడల్ డెమో ఫామ్ స్థలాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ డెమో ఫామ్ ను ఏ విధంగా అభివృద్ధి చేయాలి అనే దానిపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ డెమో ఫామ్ లో కూరగాయల సాగు, మట్టితో ఇటుకల తయారీ యూనిట్, వెదురు, వాక్కాయ కంచె, క్వాయిల్ యూనిట్ షెడ్, సోలార్ డ్రైవర్ ఏర్పాటు చేయడంతో పాటు మునగ చెట్లు పెంచే విధంగా ప్రణాళికలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ మోడల్ డెమో ఫామ్ ద్వారా రైతులకు మాత్రమే కాకుండా మహిళలకు కూడా ఉపాధి అవకాశాలు కలగడం, సరికొత్త వ్యవసాయ పద్ధతులు పరిచయం కావడం ద్వారా అదనపు ఆదాయ వనరులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి ఎన్ ప్రసాద్, ఆర్ ఐ నరసింహారావు, ఎస్సారెల్పి ఏఈ సందీప్, ఏపీఓ విజయలక్ష్మి, ఏపీఎం హేమంతిని, పంచాయతీ సెక్రెటరీ భవాని, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



# మంటపాల్లో కొలువుదీరిన బొజ్జ గణపయ్యలు

## - రెండవ రోజూ బాలగణపతి అలంకరణ







కొత్తగూడెం, ఆగస్టు 28 – ప్రభాతవార్త:

"జైజై గణేశా.. జై కొడతా గణేశా... జయములివ్వు బొజ్జ గణేశా... గణేశా..!! హాయ్.. హాయ్... గణేశా... అడిగేస్తా గణేశా.. అభయమివ్వు బుజ్జి గణేశా...!!" అంటూ భక్తులు మంటపాల్లో బొజ్జ గణపయ్యలను కొలువుదీర్చారు. జిల్లా వ్యాప్తంగా వినాయక చవితి వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 27వ తేదీ నుంచి సెప్టెంబర్ 6వ తేదీ వరకు వినాయక చవితి ఉత్సవాలు జరగనున్నాయి. ఇందులో భాగంగా తొలిరోజు భక్తులు జిల్లా వ్యాప్తంగా స్వామివారిని మంటపాల్లో, ఆలయాల్లో కొలువుదీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండవ రోజు కూడా స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. రెండవ రోజు మంగళవాయిద్యాలతో తీర్థపు బిందె, నిత్యార్చన, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష్మీగణపతి అనుష్టానం, వేద పారాయణం, సూర్య నమస్కారాలు, చతురావృత్తి తర్పణం, లక్ష్మీగణపతిహోమం, నీరాజనం, తీర్థ ప్రసాద వినియోగం, విశేష పత్రి పూజ, మహాలింగార్చన పూజలు జరిగాయి. రెండవ రోజు స్వామివారిని శ్రీ బాల గణపతి రూపంలో దర్శనమిచ్చారు. అన్ని ఏరియాల్లో స్వామివారికి ప్రత్యేక అలంకరణలు జరిగాయి.

# పాలకులను ధైర్యంగా నిలదీసిన ధీరుడు సురవరం...



కొత్తగూడెం టౌన్, ఆగస్టు 28 – ప్రభాతవార్త:

పాలకులను ధైర్యంగా నిలదీసిన ధీరుడు, గొప్ప కమ్యూనిస్టు యోధుడు, ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అని ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వరక అజిత్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ... మంచి కమ్యూనిస్టుగా ఉత్తమ పార్లమెంటేరియన్ గా పనిచేసిన ఆయన తన తుది శ్వాస వరకు ప్రజల తరపున పోరాడారన్నారు. విద్యార్థి రాజకీయాలనుండి తన ప్రస్థానాన్ని ప్రారంభించి ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా విద్యార్థుల యువజనుల సమస్యలపై ఉద్యమాలు నిర్వహించడంతోపాటుగా భారత కమ్యూనిస్టు పార్టీ లో పనిచేస్తూ అత్యున్నత స్థాయిలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా రెండుసార్లు ఎన్నికై రైతుల కార్మికుల పేద మధ్య తరగతి ప్రజల సమస్యల పరిష్కారం కోసం దేశం మొత్తంగా సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహించే విధంగా కార్యాచరణ రూపొందించి అమలు చేసిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అనీ, రెండు పర్యాయాలు నల్గొండ పార్లమెంటు సభ్యుడుగా అత్యధిక మెజారిటీతో ఎన్నికై పార్లమెంటులో ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పాలకులను ధైర్యంగా నిలదీసిన ధీరుడు సురవరం అని, విలువలకు నిజాయితీకి కట్టుబడి ఉత్తమ కమ్యూనిస్టుగా తన తుది శ్వాస వరకు పోరాడిన గొప్ప కమ్యూనిస్టు సురవరం సుధాకర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్, వినయ్, జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్, జిల్లా సమితి సభ్యులు కల్పన, దీవెన, స్వప్న, స్రవంతి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రం స్థల సేకరణ పరిశీలన చేసిన డీఈవో



కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 28 – ప్రభాతవార్త:

భవిత కేంద్రం స్థల సేకరణ కోసం జిల్లా విద్యాశాఖాధికారి బాబు క్యాంప్ ప్రైమరీ పాఠశాలను సందర్శించడం జరిగింది. చుంచుపల్లి మండల కేంద్రంలో భవిత కేంద్రం భవన నిర్మాణం చేయుటకుగాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖాధికారి నాగలక్ష్మి బాబూక్యాంప్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. భవిత కేంద్రం నిర్మాణానికి గాను, స్థల సేకరణ సంబంధించి మండల విద్యాధికారి బి. బాలాజీ, పాఠశాల ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రక్కనే ఉన్న బాబు క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కూడా సందర్శించి వ్యాయామశాల స్థలాన్ని, బాబుక్యాంప్ ఖాళీగా వున్న క్వార్టర్స్ ను, పాత ఎంప్లాయిమెంట్ ఆఫీసు స్థలాలను పరిశీలించడం జరిగింది. బాబు క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనమును పరిశీలించి, విద్యార్థుల అభ్యసన సామార్థ్యలను కూడా పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు బి.నీరజ, మండల అభివృద్ధి అధికారి సుభాషిణి, మండల విద్యాధికారి బి.బాలాజీ, గ్రామ కార్యదర్శి వి.సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నది...

## - బీజేపీ జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



కొత్తగూడెం, ఆగస్టు 28 – ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయరంగంలో 42 శాతం రిజర్వేషన్లను పెంచకుండా అడ్డుకుంటున్నది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అని జైభీమ్ రావు భారత్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ఆరోపించారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పెంచుతూ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించి ఐదు నెలలు అవుతున్నప్పటికీ నేటి వరకూ ఆ బిల్లును ఆమోదించకుండా కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల పెంపును అడుగడుగునా అడ్డుకుంటుందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ బిల్లును రాష్ట్రపతికి, బీసీల ఆర్డినెన్స్ కు, గవర్నర్‌కు రాష్ట్ర ప్రభుత్వం పంపిస్తే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రపతి భవన్ ను, రాజ్ భవన్ ను తమ జేబు సంస్థలా వాడుకుంటుందని, రాజ్యాంగ బద్ధమైనటువంటి రాష్ట్రపతి, గవర్నర్‌లను స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోనీయకుండా కేంద్ర ప్రభుత్వం తమ రాజకీయ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ బీసీ రిజర్వేషన్ల బిల్లుకు మోక్షం కలిగించకుండా బీజేపీ బీసీల పట్ల తన వ్యతిరేక వైఖరితో అడ్డుకుంటుందని, నాటి మండల్ కమీషన్ నుండి నేటి బీసీ బిల్లు వరకు బీజేపీ బీసీలను మోసం చేస్తూనే ఉందన్నారు. బీజేపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించకపోతే త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకి బీసీలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఇప్పటికైనా బీజేపీ బీసీల పట్ల తమ వైఖరి మార్చుకొని వెంటనే బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేబీపీ జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు, పగవాల సునీల్ కుమార్, పూణెం మురళి, నరేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాల నిమజ్జనం



తల్లాడ, ఆగస్టు 28, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన తల్లాడలోని ఆర్యవైశ్యులు మట్టి విగ్రహాలనే పూజించాలని కోరుతూ పూజల అనంతరం గురువారం నిమజ్జనం చేశారు. తల్లాడకు చెందిన షరాబు మణికంఠ, సంతోష్, మురళీ, బాబు, అనుమోలు సర్వేశ్వరరావు, సతీష్, నంబూరి కనకదుర్గా ప్రసాద్, బుస్సా ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను పూజించి, సంతోషంగా నిమజ్జనం చేశారు. పర్యావరణాన్ని ప్రతి ఒక్కరు కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ఘనంగా గణపతి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

## - గణేష్ టెంపుల్‌లో అద్దాల మంటపాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

కొత్తగూడెం, ఆగస్టు 28 – ప్రభాతవార్త:



దేవాదాయ ధర్మాదాయ శాఖభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణం శ్రీవిజయ విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో వైభవంగా శ్రీగణపతి నవరాత్ర బ్రహ్మోత్సవములు ప్రారంభమయ్యాయి. ఉదయం 5 గంటలకు శ్రీస్వామివారికి మంగళ వాద్యములు, మంగళ తోరణములు, అలంకరణ. ఉదయం 6 గంటలకు శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామివారి పంచామృత ఫలరసాభిషేకము, శ్రీ రజిత కవచ అలంకరణ, ఏడు గంటలకు నీరాజనం, తీర్థ ప్రసాద వినియోగము, మాలాధారణలు. 9.30 గంటలకు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనము, రక్షాబంధన, దీక్షాధారణ జరిగాయి. అనంతరం జరిగిన పూజల్లో కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని కలశ స్థాపన, అద్దాల మండపం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమాలలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని, స్వామివారిని దర్శించుకొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు. ఈ రోజు మొదటి రోజు శ్రీ స్వామివారు శ్రీ కవచాలంకృత గణపతి అలంకారములో భక్తులకు దర్శనమిచ్చినారు. రెండవ రోజు గురువారం బాలగణపతి రూపంలో దర్శనమిచ్చారు.

# పాతకొత్తగూడెం యూపీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

కొత్తగూడెం, ఆగస్టు 28 – ప్రభాతవార్త:

కొత్తగూడెం మండలం పాత కొత్తగూడెంను డీఎంహెచ్‌వో జయలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూపీహెచ్‌సీలో అందుతున్న ఆరోగ్య సేవలు గూర్చి డాక్టర్ రాకేష్‌ని అడిగి తెలుసుకున్నారు, ఓపీ, ఐపీ సేవలు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలియజేశారు, లాబరేటరీలో చేస్తున్న పరీక్షలు, గర్భిణీల నమోదు, గర్భిణీల సేవలపై వాకబు చేశారు, ప్రతి గర్భిణీ స్త్రీ కి సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయవలెనని తెలియజేశారు, అర్హులైన పిల్లలకు, గర్భిణీలకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వవలెనని మధుమేహం, రక్తపోటు వారికి క్రమం తప్పకుండా మందులు అందించవలనని తెలియజేశారు. 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి ఎన్సీడీ స్క్రీనింగ్ నిర్వహించవలెనని తెలియజేశారు. మానసిక రుగ్మతలతో బాధపడే వారి కోసం టెలి మానస్ సేవలు ఉపయోగించుకోవాలని తెలియజేశారు, వయోవృద్ధుల కోసం ప్రభుత్వ ఆసుపత్రి కొత్తగూడెం నందు పాలియేటివ్ కేర్ సేవలు అందుబాటులో ఉన్నాయని క్యాన్సర్ కేసులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారి కోసం పాలియేటు కేర్ సేవలు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. పాత కొత్తగూడెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరి గోడ, డ్రగ్ స్టోర్ మరమ్మత్తుల గురించి అంచనాలు తయారు చేసి పంపించాలని డాక్టర్ రాకేష్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో రాంప్రసాద్, సౌమ్య ఫార్మసిస్ట్, జయంతి నర్సింగ్ ఆఫీసర్, నాగమణి ఎల్‌టీ పాల్గొన్నారు



## తాహాశీల్దార్ కార్యాలయం వద్ద రైతు సంఘం ధర్నా

**- రైతన్నలకు సరిపడ యూరియాని వెంటనే అందించాలి: సిపిఐ**



**ఆళ్లపల్లి ఆగస్టు 28 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో రాష్ట్ర రైతు సంఘం పిలుపుమేరకు సిపిఐ పార్టీ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కార్యదర్శి కొమరం హనుమంతు అధ్యక్షతన గురువారం స్థానిక తాహాశీల్దార్ కార్యాలయంలో ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు ఎల్లయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులపై మొండి వైఖరి చూపెడుతుందని వ్యవసాయంపై ఆధారపడినటువంటి రైతులు అప్పులు చేసి పత్తి మొక్కజొన్న వరి కూరగాయల పంటలు సాగు చేసుకున్నటువంటి రైతులకు యూరియా కొరత ఉండటంతో రైతులు పంటలు దిగుమతి రాక నష్టపోయే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు 10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను తెలంగాణ రాష్ట్రానికి ఇస్తానని చెప్పి ఐదు లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసి చేతులు దులుపుకుందని తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు బాధలు ఆవేదన పంటలు నష్టపోయే పరిస్థితి ని దృష్టిలో పెట్టుకొని తక్షణమే యూరియాను సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని రైతులకు ఇచ్చే యూరియా పంపిణీలో అవినీతి పైరవీలు దళారీ వ్యవస్థను అదుపు చేసి ప్రతి రైతుకు యూరియా పంపిణీ చేయాలని అదేవిధంగా రైతులకు సబ్సిడీలో భాగంగా పురుగు మందులు వ్యవసాయ పరికరాలు అందించాలని రాష్ట్ర రైతు సంఘం పిలుపుమేరకు మండల తహసీల్దారులకు వినతి పత్రాలు అందజేస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఎస్కె రహీం మండల కార్యవర్గ సభ్యులు కుంట మహదేవ్ రేసుసురేందర్ మద్దెల వెంకటేశ్వర్లు తాళ్లపల్లి రమేష్ సాయన్న రమేష్ కోర రంగయ్య నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిదేవుడు వినాయకుని ఆశీస్సులు మనందరికీ కావాలి

**- రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



**పాల్వంచ టౌన్, ఆగస్టు 28 – ప్రభాతవార్త:** ఆదిదేవుడు వినాయకుడి అనుగ్రహం, ఆశీస్సులు మనందరికీ కావాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం వినాయక చవితి సందర్భంగా పాల్వంచ పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహ ప్రతిష్ఠా పూజల్లో కొత్వాల పాల్గొని, పూజలు చేశారు. పాల్వంచ పట్టణ పరిధిలోని పాత పాల్వంచ యూత్ ఆధ్వర్యంలో, రాంనగర్ లో కాపు సంఘం ఆధ్వర్యంలో, యూత్ కమిటీ ఆధ్వర్యంలో, వడ్డుగూడెంలో షేక్ ఖాసీం ఆధ్వర్యంలో, బొల్లోరిగూడెం లో వర్తక సంఘం ఆధ్వర్యంలో, కాంట్రాక్టర్స్ కాలనీలో, రాహుల్ గాంధీ నగర్ లో, శ్రీనగర్ లో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి మహోత్సవ మండపాలను కొత్వాల సందర్శించి, పూజలు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ...మనం చేసే పనులను ఎలాంటి విఘ్నాలు ఏర్పడకుండా గణేశుడు ఆదుకుంటారన్నారు. నిత్యం గణేశున్ని పూజిస్తే శుభాలు జరుగుతాయని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, నాయకులు ఎస్వీఆర్కే ఆచార్యులు, బద్ది కిషోర్, కందుకూరి రాము, చింతా నాగరాజు, ఉండేటి శాంతివర్ధన్, లక్ష్మణ్, కాపా శ్రీను, అజీత్, చిన్న పండు, పెండ్యాల కృష్ణమూర్తి, చలవాది ప్రకాష్, సకినాల రాము, సాదం రామకృష్ణ, చావా శ్రీను, నాని, డిష్ ప్రసాద్, పొందూరి నరసింహారావు, కర్నాటి వేణు, గంధం నర్సింహారావు, కేశబోయిన కోటేశ్వరరావు, బాడిశ శంకర్ రావు, విశి నాయుడు, మల్లేష్ నాయుడు, ఖాసీం, వెంకటనారాయణ, డోలి శ్రీను, అన్వార్, శంకరన్న, సూర్యం, పుల్లారావు, ఉదయ్, వెంకట్ పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి



**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 28 – ప్రభాతవార్త:** మండలంలోని వేపలగడ్డ గ్రామపంచాయతీ కార్యదర్శి సుభాష్ చంద్రపై అధికారులు చర్యలు తీసుకోవాలని సేవాలాల్ బంజారా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాంబాబు నాయక్ డిమాండ్ చేశారు. లక్ష్మీదేవిపల్లి మండలం వేపలగడ్డ గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న సుభాష్ చంద్ర గత 45 రోజులుగా విధులు హాజరుకాకుండా గైర్హాజరు అవుతున్నాడు అని దానివల్ల వేపల గడ్డ గ్రామపంచాయతీ ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఈ వర్షాకాలంలో సీజనల్ విష జ్వరాలు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పంచాయతీ పరిధిలోని శానిటరీ పనులు బ్లీచింగ్ పౌడర్ చెత్త మురికిగుంటలు వీధి దీపాలు అపరిశుభ్రంగా ఉండటం వలన గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కొత్తగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లు బిల్లులకు సంబంధించి ఫోటో క్యాప్చర్ లేక ఇందిరమ్మ లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని ఏ చిన్న పని కోసం పంచాయతీ కార్యాలయానికి వెళితే తాళం వేసి ఉంటుందని పంచాయతీ కార్యదర్శి సక్రమంగా విధులకు హాజరు కావడం లేదని, దీనివల్ల పంచాయతీలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వెంటనే పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకుని వేరే అధికారిని నియమించాలని వేపలగడ్డ ప్రజలు కోరుతున్నారు.

## విఘ్నాలన్ని తొలగించే దేవుడు విఘ్నేశ్వరుడు

**- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

**చుంచుపల్లి, ఆగస్టు 28 – ప్రభాతవార్త:** చుంచుపల్లి షీ టీం పోలీస్ స్టేషన్ పక్కన బొమ్మిడి శ్రీకాంత్ ఏర్పాటు చేసిన భారీ వినాయకుని



సందర్శించి, పూజలు చేసి కొబ్బరికాయ కొట్టి తీర్థప్రసాదాలను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధులు స్వీకరించారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ కమిటీ చైర్మన్ దిండిగల్ రాజేందర్, గణేష్ కమిటీ సభ్యులు బొమ్మిడి శ్రీకాంత్, బొమ్మిడి రమాకాంత్, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, పాల్వంచ సొసైటీ వైస్ చైర్మన్ కంపల్లి కనకేష్, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, కాపు సీతాలక్ష్మి, టీఆర్ఎస్పీ జిల్లా అధ్యక్షులు అనుదీప్, కన్ని, బాబి, జగదం కిరణ్, సాయి, పవన, పులి, విజయ్, శివ, నాగరాజు, నాగ వెంకట్, గణేష్ మండప కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్కూల్లో వైద్య ఆరోగ్యశిబిరం

**ములకలపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మూకమామిడి గ్రామంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాలలో మంగపేట పీహెచ్సీ ఆధ్వర్యంలో వైద్యులు సాయి కళ్యాణ్ గురువారం విద్యార్థులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 32 మందికి పరీక్షలు చేయగా సాధారణ జలుబు, చిన్న చిన్న రుగ్మతలు ఉండగా వారికి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ముగ్గురికి జ్వరం ఉన్నట్లు గుర్తించి డెంగ్యూ, మలేరియా టెస్టులు చేయించగా నెగిటివ్ వచ్చిందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. కళాశాలలో వంటగది, డైనింగ్ హాల్, క్లాస్‌రూమ్లో శానిటేషన్ పరిశీలించారు. ఈ శిబిరంలో వైద్యులతో పాటు హెచ్ఈవో రామకృష్ణ, హెల్త్ సూపర్వైజర్లు శ్రీకృష్ణ, ధనలక్ష్మి, ఎంఎల్హెచ్పీ పూజా ప్రసన్న, ఏఎన్ఎం అనిత, ఆశాలు పాల్గొన్నారు.






## రైతులకు అవసరమైనంత యూరియాను అందించాలి

**- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు డిమాండ్**

**- సబ్సిడీలో వ్యవసాయ పరికరాలు, పురుగు మందులు, ఎరువులు అందించాలి**

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 28(ప్రభాతవార్త):**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు.వ్యవసాయ పంటలకు సరిపడా యూరియాను రైతులకు అందించాలని.తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు.ఆల్ ఇండియా కిసాన్ సభ(ఏఐకేఎస్)అనుబంధ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర సమితి ఆదేశంతో అన్నపురెడ్డిపల్లి మండలం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ పుల్లారావు కు అన్నపురెడ్డిపల్లి సంఘం నాయకులు వినతి పత్రాన్ని గురువారం ఇచ్చారు.యూరియా కొరతతో రైతులు ఆందోళన చెందుతున్నారని.మండల వ్యాప్తంగా రైతులకు యూరియాను అందించలేకపోతే.అప్పులు చేసి సాగు చేస్తున్న వివిధ రకాల పంటల దిగుబడులు గణనీయంగా తగ్గి.రైతులు కుటుంబాలు అప్పులు ఊబిలో కూరుకుపోయే పరిణామాలు ఏర్పడతాయని పేర్కొన్నారు.తెలంగాణలోని రైతాంగానికి కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు మెట్రిక్ టన్నులు యూరియా సరఫరా చేస్తామని చెప్పి.ఇప్పటివరకు 5.32 లక్షలు మెట్రిక్ టన్నులు యూరియా మాత్రమే సరఫరా చేసి చేతులు దులుపుకుందని స్పష్టం చేశారు.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పంటలకు అవసరమైనంత యూరియాను రైతులకు అందించి ఆదుకోవాలని.యూరియా పంపిణీలో చోటుచేసుకునే పైరవీలు,అక్రమాలకు అడ్డుకట్ట వేసి.దళారీ వ్యవస్థను నియంత్రించాలని.ప్రభుత్వాలు సబ్సిడీలో వ్యవసాయ పరికరాలు,పురుగుమందులు,ఎరువులు రైతులకు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు పుకే నారాయణ, పలగాని రామకృష్ణ, పలగాని కృష్ణయ్య, స్నున్న వెంకటేశ్వర్లు, స్నున్న సావిత్రి, వేముల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లు జాబితాను విడుదల చేసిన ఎంపీడీవో మహాలక్ష్మి

**- ఆగస్టు 30 తేదీ వరకు జాబితాపై అభ్యంతరాలు స్వీకరణ**

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 28(ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల



సంఘం ఆదేశాలతో అన్నపురెడ్డిపల్లి మండలంలోని ఓటర్లు జాబితాను విడుదల చేశారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామ పంచాయతీల్లో వార్డుల విభజనలతో... పోలింగ్ కేంద్రాలు జాబితా,వార్డులు వారిగా ఫోటోలతో కూడిన ఓటర్లు జాబితాను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి సిబ్బందితో కలిసి గురువారం ప్రదర్శించారు.ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కూడా ఓటర్లు జాబితా ప్రదర్శించామని అన్నారు.అన్నపురెడ్డిపల్లి మండలంలో 98 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని.పురుషులు 8 వేలు 3 వందలు 63 మంది ఓటర్లు,మహిళలు 8 వేలు 5 వందలు 69 మంది ఓటర్లు, మండల వ్యాప్తంగా మొత్తం ఓటర్లు 16 వేలు 9 వందలు 32 మంది నమోదు కాబడ్డారని తెలియజేశారు.పోలింగ్ కేంద్రాలు,ఓటర్ల జాబితాలో అభ్యంతరాలను ఆగస్టు 30 తేదీ వరకు రాతపూర్వకంగా తెలియజేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీఓ షబ్నా,యుడిసి శ్రీను,జూనియర్ అసిస్టెంట్ నారం వెంకటేశ్వర్లు ఉన్నారు.

## గణపతి మండపాల వద్ద పాయింట్ బుక్స్ పరిశీలించిన ఎస్సై హరిత



ముదిగొండ, ప్రభాతవార్త ఆగస్టు 28:

సీఐ వడ్డేపల్లి మురళి ఆదేశాల మేరకు గణపతి నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా మండలంలోని గణపతి మండపాల వద్ద పోలీసులు పర్యవేక్షణను బలోపేతం చేస్తున్నారు. ఈ క్రమంలో ముదిగొండ, వెంకటాపాలెం గ్రామాల్లోని గణపతి మండపాలను ఎస్సై గుమ్మడి హరిత తన సిబ్బందితో కలిసి సందర్శించారు. ఎస్సై హరిత మండపాల వద్ద ఉన్న పాయింట్ బుక్స్‌ను పరిశీలించి నిర్వాహకులతో ప్రత్యేకంగా మాట్లాడారు. పాయింట్ బుక్స్‌లో గణపతి మండపాల నిర్వహణ కమిటీ సభ్యుల వివరాలు, రాత్రి వేళల్లో డ్యూటీ నిర్వర్తించే బాధ్యులు, నిమజ్జనం సమయాలు, నిమజ్జనం సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మొదలైన అంశాలు స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. అదే విధంగా సీఐ మురళి సూచనల మేరకు మండపాల వద్ద భద్రతా చర్యలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని నిర్వాహకులకు సూచనలు చేశారు. ప్రతి మండపాన్ని పోలీసులు ఎప్పటికప్పుడు సందర్శించి పర్యవేక్షిస్తారని ఎస్సై హరిత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హరిత, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకై స్పీడుగనుల ఏర్పాటు

**- సీఐ మురళి**



ముదిగొండ, ప్రభాతవార్త. ఆగస్టు 28:

నేషనల్ హైవేపై వాహనదారులు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ముదిగొండ సీఐ ఓ.మురళి తెలిపారు. ఆయన మీడియా ద్వారా వాహనదారులకు సూచనలు చేస్తూ, రహదారి భద్రత అందరి బాధ్యత అని స్పష్టం చేశారు.సీఐ మురళి వివరాల ప్రకారం, వెంకటగిరి క్రాస్ రోడ్డు నుండి కోదాడ క్రాస్ రోడ్ వరకు అతివేగంగా వెళ్ళే వాహనదారులపై భారీ జరిమానాలు విధించే విధంగా స్పీడుగనులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అతివేగం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.అదేవిధంగా ఇటీవల కాలంలో నేషనల్ హైవేపై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, వాటి పరిష్కారానికి నేషనల్ హైవే అథారిటీ డి.ఈ., సేఫ్టీ అధికారులకు పలు సూచనలు చేసినట్లు సీఐ మురళి తెలిపారు. వీటిపై అధికారులు స్పందించి, అవసరమైన మార్పులు, భద్రతా చర్యలు త్వరలోనే అమలు చేయనున్నట్లు వెల్లడించారు. సీఐ మురళి సూచనలు వాహనదారులకు నిబంధనలకు విరుద్ధంగా అతివేగం, ఓవర్‌టేక్ చేయరాదు. మద్యం సేవించి వాహనం నడపడం పూర్తిగా నిషేధం. ..హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం తప్పనిసరి. రాత్రి డ్రైవింగ్‌లో వాహన లైట్లు సరిగా వాడాలి. అలసటగా ఉన్నప్పుడు డ్రైవింగ్ చేయకుండా విశ్రాంతి తీసుకోవాలి.వాహనదారుల భద్రత మా బాధ్యత, కానీ ప్రతి ఒక్కరూ రహదారి నియమాలను పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించుకోవచ్చు" అని సీఐ మురళి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హరిత పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వర్ష బీభత్సం .. చింతకాని అతలాకుతలం...

- పొంగిన వాగులు, వంకలు
- చెరువులను తలపించిన పంట పొలాలు...
- నీట మునిగినా వరి, పత్తి పంటలు
- పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు...
- వరద ప్రభావని అంచనవేస్తున్న అధికారులు..





చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 28:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు రోజుల నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్ష బీభత్సం కు చింతకాని మండలం అతలాకుతలం అయింది వాగులు వంకలు పరవాలు తొక్కుతున్నాయి రామకృష్ణాపురం గ్రామ శివారులో కందికుంట చెరువు అలుగుపడి ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారిపై రామకృష్ణ పురం ధంసలాపురం ల మధ్య వడ్డెర వాగు కాజీపై సుమారు ఐదు అడుగుల మేర వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో బోనకల్ ఖమ్మం వాహనదారులు రాకపోకలు నిలిచిపోయాయి జిల్లా కలెక్టర్ వరద ఉధృతిని పరిశీలిస్తున్నారు అంతేకాకుండా మండలంలో ఉన్నటువంటి అనేక గ్రామాల్లో వాగులు వంకలు పొంగిపొరలడంతో పలు గ్రామాలకు పూర్తిస్థాయిలో రాకపోకలు నిలిచిపోయాయీ వరద ప్రభావాన్ని ఎప్పటికప్పుడు ఆయా శాఖలఅధికారులు అంచనా వేస్తూ వస్తున్నారు చింతకాని నేరేడ గ్రామానికి దాసరి బంధం వాగు ఉధృతంగా ప్రవహించడంతో చింతకాని ,నేరడ గ్రామాల రాకపోకలు నిలిచిపోయయీ అదే విధంగా నేరడ లచ్చగూడెం మధ్య వరద ప్రవహం రావడంతో నేరడ ,లచ్చగూడెం గ్రామాల రాకపోకలు నిలిపీ వేశారు అదేవిధంగా కొనిజర్ల ప్రొద్దుటూరు మధ్యలో నాగిలిగొండ దగ్గర బంధం వాగు సుమారు నాలుగు అడుగులు పైగా రోడ్డుపై ఉధృతంగా ప్రవహించడంతో కొనిజర్ల ,ప్రొద్దుటూరు గ్రామాల రాకపోకలు బంద్ అయ్యాయి అంతేకాకుండా నాగులవంచ పాతర్లపాడు బోనకల్ మండలం రామాపురం గ్రామాలకు నాగులవంచ బండ్రేవు వాగు ఉధృతంగా ప్రవహించడంతో పూర్తిస్థాయిలో రాకపోకలు నిలిచిపోయి పంచాయతీ సిబ్బంది ట్రక్టర్లు సాయంతో వాహనదారులు వెనక పంపడం జరుగుతుంది ఇదే క్రమంలో మత్కేపల్లి చింతకాని తుమ్మలమ్మ చెరువు ఆగు అధికంగా ప్రవహించడంతో దాని పరిసర ప్రభావిత ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో వరి పత్తి పంటలు నీటి మునిగి కొట్టుకుపోయని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా తిరుమలపురం ,తిమ్మినేనిపాలెం మధ్య పంటలు నీటి మునిగిపోయింది అంతేకాకుండా నాగులవంచ రైల్వే ట్రాక్ పక్కన ఉన్న ఎన్ఎస్పీ కాలవ వరద ప్రభావం ఎక్కువ అవ్వడంతో పాతర్లపాడు ఎస్సీ కాలనీ ఇళ్లల్లో నీళ్ల చేరాయి ఏది ఏమైనా రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలం ఉక్కిరి బిక్కిరి అవుతుంది మండల ప్రజలందరూ అత్యవసరమైతే తప్ప ఎట్టి పరిస్థితుల్లో బయటికి రావద్దని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

**- వరద ఉధృతి ప్రాంతాలను పరిశీలించిన ఎస్సై వెంకన్న**





**బోనకల్, ప్రభాతవార్త:** పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ వర్షాల కారణంగా వరదలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.గురువారం ఎస్సై పొదిలి వెంకన్న తమ సిబ్బందితో కలిసి వెళ్లి వాగులు ప్రవహిస్తున్న కల్వర్టు ప్రాంతాలను పరిశీలించారు.ముందుగా కలకోట రాళ్లవాగుపై వరద నీరు పొంగి ప్రవహిస్తున్న కల్వర్టును పరిశిలించారు,అటుగా ప్రయాణం చేసే కలకోట రాయన్నపేట ప్రయాణికుల రాకపోకలు బంద్ చేసిన్నట్లు తెలిపారు,అనంతరం చిన్నబిరవల్లి గ్రామం,పెద్దబిరవల్లి గ్రామ ఈశాన్య రోడ్డు వద్ద పొంగి ప్రవహిస్తున్న వరద ఉధృతిని పరిశీలించారు,వరదలు తగ్గుముఖం పట్టేవరకు స్థానిక గ్రామాల ప్రజల రాకపోకలు జరగకుండా పంచాయతీ ట్రాక్టర్లు అడ్డుగా ఏర్పాటు చేశారు,కావున ఆయా గ్రామాల ప్రజలు వరదలు తగ్గు ముఖం పట్టే వరకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వెంకన్న తెలిపారు.




## భారీ వర్షాలు దృష్ట్యా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- తాసిల్దార్ రమాదేవి**



బోనకల్, ప్రభాతవార్త :


భారీ వర్షాల దృష్ట్యా ప్రజలుఅప్రమత్తంగా ఉండాలని తాసీల్దార్ మద్దెల రమాదేవి అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ.. తుఫాన్ కారణంగా మరో నాలుగు రోజుల వరకు భారీ వర్షాలు కురువనున్నట్లు తెలిపారు. వాతావరణం శాఖ ఇచ్చిన సమాచారం మేరకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. మండల ప్రజలు ఆయా గ్రామాల్లో వర్షాల కారణంగా ఎవరూ బయటకు వెళ్లవద్దన్నారు. వ్యవసాయ పనులు, చేపలు పట్టడం, పశువులు, గొర్రెలను మేపేందుకు తీసుకుని పోవద్దని సూచించారు. అలాగే పాత ఇండ్లలో, కూలిపోయే ఇండ్లలో ఉంటే ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలన్నారు. వాగుల పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

## అధిక వర్షపాతం వరదల వలన పదేపదే నష్టపోతున్న కలకోట మత్యకారులు

బోనకల్, ప్రభాతవార్త:



మండలం పరిధిలోని కలకోట గ్రామంలో 40 సంవత్సరాలుగా హరిజన మత్స్య పారిశ్రామిక సాహర సంఘం ఏర్పడింది ఆనాటి ప్రభుత్వం వారు 203 మంది మాదిగ మాల కుటుంబాలను మత్స్యకారులుగా సొసైటీ ఏర్పాటు చేసి చాపల వృత్తిపై ఆధారపడి బ్రతుకుతున్నారు కానీ ఈ సంవత్సరం కొన్ని అనివార్య కారణాల వలన చెరువులో చేపలు పట్టుకోలేకపోయారు పదేపదే అధిక వర్షాభావ పరిస్థితుల వలన వరదలు రావడం వలన చేపలు మొత్తం చెరువులో 100 టన్నుల చాపలు వలలు జాలీలు పడవలు వరదకు కొట్టుకుపోవడం జరిగింది ఇలా జరగటం వలన 203 మంది కుటుంబాలు రెండు సంవత్సరాలు చాపలు పెంపకమునకు పెట్టుబడి పెట్టడం జరిగింది ఈ వరదల వలన చాపలు కొట్టకపోవడం వలన అప్పు తీర్చుకోలేని పరిస్థితి ఏర్పడింది కావున అధికారులు ప్రభుత్వం వారు స్పందించి నష్టపోయిన మత్స్య కారులకు తగు న్యాయం చేయగలరని మత్స్యకారులు కోరుచున్నారు ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు బలుగురి అచ్చయ్య సంఘ సెక్రెటరీ యంగల రవి కుమార్ ఉపాధ్యక్షుడు తోటపల్లి జాషువా డైరెక్టర్స్ ప్రభాకర్ సుందర్రావు దావీదు బాబు సంఘ సభ్యులు పాల్గొన్నారు.





# గిరిజన గ్రామాల అభివృద్ధికి పటిష్ట కార్యాచరణ

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం, ఆగస్టు 28, ప్రభాతవార్త :**




గిరిజన గ్రామాల అభివృద్ధికి పటిష్ట కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన 63 మంది మాస్టర్ లకు గురువారం నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..గిరిజనుల వికాసానికి, సామాజిక ఆర్థిక అభివృద్ధి కోసం పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం రూపొందించిందని అన్నారు. రాబోయే 5 సంవత్సరాల పాటు ఈ కార్యక్రమం క్రింద 79 వేల 156 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుండగా, ఇందులో కేంద్ర ప్రభుత్వం (70 ), రాష్ట్ర ప్రభుత్వం (30 ) భరిస్తాయన్నారు. ఖమ్మం జిల్లాలో 9 మండలాల పరిధిలో 35 గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాల లోని గిరిజన జనాభాకు అందుబాటులో ఉన్న వనరులు పరిశీలించి ఇంకా ఏమేమి వసతులు కావాలో ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో గిరిజన ప్రజలతో ఇంటారాక్ట్ అవుతూ, వారికి అవసరమైన వసతులు, సౌకర్యాల కల్పన గురించి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాలలో గిరిజన జనాభాకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద పక్కా ఇండ్లు, జల్ జీవన్ మిషన్ క్రింద త్రాగు నీరు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద గ్రామాలలో రోడ్లు ఉండేలా చూడాలని అన్నారు. పీ.ఎం. సూర్య ఘర్ పథకం క్రింద గ్రామాలలో ఆసక్తి గల గిరిజనుల ఇంటిపై సోలార్ విద్యుత్ ప్యానెల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి కుటుంబానికి గ్యాస్ కనెక్షన్ ఉండేలా చూడాలని, సమగ్ర శిక్ష అభియాన్ క్రింద పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, ప్రతి కుటుంబానికి ఆయుష్మాన్ కార్డు అందించాలని, అవసరమైన చోట అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. రొటీన్ కార్యక్రమంలా కాకుండా, గిరిజనులకు కావాల్సిన సదుపాయాలు, వసతులు వారే నిర్ణయించుకొనే విధంగా వారికి సులభతరం చేయాలన్నారు. తరతరాల నుండి వెనుకబడిన గిరిజన ప్రాంతాలకు ప్రభుత్వాల నుండే సహాయం అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో గిరిజనుల సమస్యలు తెలుసుకొని, నిజాయితీగా, నిస్వార్థంగా, నిష్పక్షపాతంగా, అంకితభావంతో ప్రతి గిరిజనుడికి విద్య, వైద్యం వంటి కనీస సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో, అన్ని శాఖల సమన్వయంతో గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని అధికారులతో, కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మీ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ పుష్పాలత, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడే తత్వం అలవర్చుకోవాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- ఉన్నత లక్ష్యం ఏర్పరచుకొని ఏకాగ్రతతో లక్ష్య సాధనకు కృషి చేయాలి**

**- సోషల్ మీడియాకు పరిమితంగా చూడాలి**

**ఖమ్మం, ఆగస్టు 28, ప్రభాతవార్త:**



ఎక్కడ ఉన్న, ఏం చదివిన కష్టపడే తత్వం ఉన్నప్పుడే అనుకున్నది సాధిస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మిషన్ వాత్సల్య కార్యక్రమంలో భాగంగా పీఎం కేర్స్ పథకం క్రింద పిల్లలకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, పిల్లలకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు పీఎం కేర్స్ క్రింద 10 లక్షల రూపాయల పోస్టల్ డిపాజిట్, వారి చదువు, కెరీర్ పరంగా స్థిర పడే విధంగా ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. సోషల్ మీడియా నియంత్రణతో ఉపయోగించాలని, సోషల్ మీడియా తో సమయాన్ని వృధా చేసుకోవద్దని అన్నారు. సోషల్ మీడియా బదులు ఆటలు ఆడితే శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ఇంటర్ నెట్ ను మంచి విషయాలు నేర్చుకోవడానికి వాదాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె.రాంగోపాల్ రెడ్డి, జిల్లా బాలల సంరక్షణ కమిటీ చైర్ పర్సన్ భారతి రాణి, జిల్లా బాలల పరిరక్షణ అధికారిణి విష్ణు వందన, సంక్షేమ శాఖ అధికారులు, పిల్లలు, పిల్లల సంరక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెంలో భారీ వర్షం

**- పర్ణశాలలో నీట మునిగిన సీతమ్మవారి నారచీరల ప్రదేశం**

**- పొర్లిపొంగుతున్న పలు వాగులు, వంకలు**

**- పర్ణశాల, దుమ్ముగూడెం వద్ద పెరుగుతున్న గోదావరి నీటిమట్టం**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలో గురువారం భారీ వర్షం పడింది. దీంతో జనజీవనం హస్తవ్యస్తం అయ్యింది. గురువారం ఉదయం నుంచి ఎడతెరుపు లేని వర్షం పడడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మండలంలోని పలు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల వద్ద సీతవాగు ఉధృతంగా ప్రవహించడంతో సీతమ్మవారి నారచీరల ప్రదేశం నీట మునిగింది. ఆ ప్రదేశంలో సీతమ్మవారి విగ్రహం, శ్రీరాముని రాతి సింహాసనం, సీతమ్మవారి నారచీరల ప్రదేశం, తూర్పునక్క చెట్టు ప్రదేశం నీట మునిగాయి. అలాగే భారీ వర్షానికి సున్నంబట్టి, బైరాగులపాడు గ్రామాల మధ్య ప్రధాన రహదారిపై వర్షపు నీరు చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే దుమ్ముగూడెం మండలంలోని అనేక చెరువులు పూర్తి స్థాయిలో నిండాయి.

**-పర్ణశాల, దుమ్ముగూడెం వద్ద పెరుగుతున్న గోదావరి నీటిమట్టం**

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నీటిమట్టం క్రమేపీ పెరుగుతుంది. మండల పరిధిలోని పర్ణశాల, దుమ్ముగూడెం వద్ద గోదావరి ఉధృతి పెరిగింది. దుమ్ముగూడెం హెడ్‌లాక్స్ వద్ద గురువారం సాయంత్రం 17.02 అడుగులకు గోదావరి నీటిమట్టం చేరింది. దుమ్ముగూడెం గ్రామం వద్ద గోదావరి కరకట్టకు ఉన్న స్లూయిస్ వద్ద గోదావరి నీరు స్లూయిస్ ద్వారా గ్రామంలోకి రాకుండా ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఇసుక



బస్తాలను అమర్చారు. వర్షాలు, వరదలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అన్ని శాఖల అధికారుల సమన్వయంతో గణేష్ నిమజ్జనోత్సవ ఏర్పాట్లు

**-జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



గణేష్ నవరాత్రుల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనోత్సవానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ పటిష్టమైన ఏర్పాట్లను చేయడం జరుగుతుందని ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు. ఈ సందర్భంగా గోదావరి నది కరకట్ట వద్ద జరుగుతున్న నిమజ్జనోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడ ఉన్న అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గోదావరి నది ఉదృతంగా ప్రవహిస్తూ ప్రమాదకరంగా మారుతున్న క్రమంలో పరిసర ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గోదావరి నదీ ప్రవాహాన్ని వీక్షించేందుకు కరకట్ట మీదకు ఎవరూ రాకూడదని సూచించారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో కరకట్ట మీద ఎవరైనా సంచరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కరకట్ట పరిసర ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. నిమజ్జనోత్సవానికి గణేష్ ప్రతిమలను తీసుకొని వచ్చే ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారి సూచనలను పాటిస్తూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, భద్రాచలం సీఐ నాగరాజు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో భారీ వర్షం...

**- 175 మిమీవర్షపాతం నమోదు..**

**- పొంగిపొర్లుతున్న వాగులు వంకలు..**

**- జలమయమైన రహదారులు...**

**- కిష్టారం, యాతాలకుంట రాకపోకలు బంద్..**

**- పర్యవేక్షించిన సీఐ..**

**సత్తుపల్లి ఆగస్టు 28 ప్రభాతవార్త :**

బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుఫాను ప్రభావం మూలంగా గత రెండు రోజుల నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఎగువ ప్రాంతం నుంచి వచ్చిన వరద సత్తుపల్లి ని ముంచేసింది. ఈ వర్షాల వల్ల చెరువులు నీటితో నిండి వాగులు, వంకలు, జలమయమయ్యాయి. ఎగు ప్రాంతాల నుంచి వచ్చిన నీరు సత్తుపల్లి మీదకు రావడంతో ఏంసూరు వైపు వెళ్లే రహదారి అర్బన్ పార్క్ వద్ద రోడ్డుపై మోకాలు ఎత్తు నీళ్ల ప్రవహించటంతో రాకపోకలకు ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగింది,



అలాగే సిద్ధారం రోడ్లో ఎమ్మార్ గార్డెన్ సమీపంలో రోడ్లపై పెద్ద ఎత్తున నీరు చేరటంతో రాకపోకలకు అంతరాయం కలిగింది, అలాగే సత్తుపల్లి టు ఖమ్మం వైపు వెళ్లే ప్రధాన రహదారి కిష్టారం సమీపంలో రహదారిపై రెండు అడుగుల ఎత్తులో నీరు ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది, విషయం తెలుసుకున్న సీఐ తుమ్మలపల్లి శ్రీహరి తన సిబ్బందితో హోటావోటీన వెళ్లి వర్షంలోనే గొడుగులు వేసుకొని రహదారి మీద ఉండి వాహనాలను అటుగా వెళ్లకుండా కొద్దిసేపు నిలుపుదల చేశారు నీటి ప్రవాహం తగ్గిన అనంతరం రాకపోకలను పునరుద్ధరించారు. కృష్టారం టు యాతాల కుంట వైపు వెళ్లే రహదారిలో వాగు ఉదృతంగా రావడంతో రోడ్డుకి ఇరువైపులా ట్రాక్టర్లు అడ్డంపెట్టి సిఐ శ్రీహరి తన సిబ్బందితో రాకపోకల్లో నిలుపుదల చేయించారు.



రెండు రోజుల నుంచి కురుస్తున్న ఈ భారీ వర్షాలకు సత్తుపల్లి ప్రాంతంలో 175 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సూచనలు మేరకు తాసిల్దార్ పున్నం సత్యనారాయణ, సీఐ తుమ్మలపల్లి శ్రీహరి, మున్సిపల్ కమిషనర్ కే నరసింహ, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు లు వర్షంలో సైతం అయ్యా ప్రాంతాల్లో గొడుగులు సహాయంతో వెళ్లి ప్రజలను అప్రమత్తం చేయడం జరిగిందని వారు తెలిపారు. గత రెండు రోజుల నుంచి కురిసిన ఈ భారీ వర్షం గురువారం 175 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావటం ఈ సీజన్లో ఎంత పెద్ద ఎత్తున ఎప్పుడు కురవలేదని పట్టణ ప్రజల పేర్కొంటున్నారు.

# అంగరంగ వైభవంగా వినాయకచవితి వేడుకలు

**- వాడవాడలా లంబోదర పూజలు**


**- మండపాల వద్ద మారుమ్రోగుతున్న భక్తి గీతాలు**

**ఖమ్మం కల్చరల్, ఆగస్టు 28 ప్రభాతవార్త:**

ఖమ్మం నగరంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం గణేష్ నవరాత్రి ఉత్సవ వేడుకలు ప్రారంభించారు. ఖమ్మం స్తంభాద్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో, ఖమ్మం పట్టణంలో గణపతి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. వాడవాడల్లో పోటీ పోటీగా వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజలు ఘనంగా నిర్వహించారు.గాంధీచౌక్, జమ్మిబండ బజార్, రోటరినగర్, బురహాన్పురం, సారధీనగర్, కమాన్బజార్, కస్పాబజార్, బస్టాండ్, రేవతి థియేటర్ సమీపంలో, గోపాలపురం ,రాపర్తినగర్, మామిళ్ళగూడెం, చర్చి కంపౌండ్, ప్రభాతటాకిస్ రోడ్డు, బోనకల్ క్రాస్ రోడ్డు, శుక్రవారంపేట, బ్రాహ్మణబజార్, మమతరోడ్డు, కాల్వోడు, ఖానాపురం. శ్రీనివాసనగర్, పంపింగ్ వెల్ రోడ్, పెద్దతండా టీచర్స్ కాలనీ గణపతి విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు జరుపుతున్నారు.ఉత్సవాల కోసం పెద్దయెత్తున మండపాలను, భారీ సెట్టింగ్లతో ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. గృహాలలో సహితం మట్టి గణపతులను ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తున్నారు. వాడవాడలా వినూత్న రీతిలో గణనాథులు పూజలందుకుంటున్నారు. ఉదయం నుంచే భక్తిప్రవత్తులతో గణనాథులను పూజించారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయకుడు వాడవాడలా కొలువుదీరుతున్నాడు. భజనలు, పాటలతో భక్తులు గణేష్ ఉత్సవాలను నిర్వహించారు. ప్రజలంతా చవితి పర్వదినాన్ని కోలాటాలు.. ఆటపాటలతో.. ఆనందోత్స వాలు, భక్తిప్రపత్తుల నడుమ జరుపుకున్నారు. నగరంలోని ఆయా విధుల్లో ఏర్పాటు చేసిన గణపతి మండపాల్లో కొలువైన గణనాధులను భక్తులు దర్శించుకొని పూజలు జరుపుతున్నారు. మండ పాల వద్ద ఆధ్యాత్మిక శోభ కళకళలాడుతుంది. తొలుత ప్రతిష్టించిన గణపతికి ప్రార్ధనలు చేసి మూహూర్తన కలశానికి నూతన వస్త్రంతో అలంకరించి, గణపతిని అవాహన చేశారు. అనంతరం ఆచమనం, దీపారాధన, సంకల్పం. షోడశోపచార పూజ అవాహనం, ఆసనం, అర్ఘ్యపాద్యాలు.. అథ అంగపూజ. శ్వేతగంధాక్షతలు, నానావిధఫల, పుష్పాలు, 21 పత్రాలతో పూజ చేశారు. అనంతరం ధూప దీప నైవేధ్యాలతో గణపయ్యకు ఇష్టమైన ఉండ్రాళ్లు, తెల్లనువ్వులు కలిపిన మోదకాలు, అప్పాలు, లడ్డూలు, పరమాన్నం, కుడుములు తదితర 21 ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. ఉదయం నుంచి ఆయా మండపాల వద్ద భక్తి పాటలు పెట్టడంతో భక్తికి పారవశ్యం నెలకొంది. కుటుంబ సమేతంగా భక్తులు ఆలయాలకు చేరుకోవడంతో ఆలయాలన్ని కిటకిటలాడుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొంతమంది భక్తులు మాలధారణ ధరించి పూజ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. గల్లీ.. గల్లీలో గణనాథుడి నామస్మరణలు.. భజనలు మార్మోగుతున్నాయి. జిల్లా కేంద్రంలో 1200 విగ్రహాలు ప్రతిష్టించారు.గోపాలపురం ఎనిమిదో డివిజన్లో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సూపర్ స్టార్ మహేష్ సేన ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దేవ భక్తిని కిషోర్ బాబు దంపతులు గాంధీ నగర్ విగ్రహదాతలు కొయ్యడ ఓంకార్ గౌడ్ చరిశ్మ , బట్టు బాబు కళావతి , 33వ డివిజన్ కార్పొరేటర్ తోట వీరభద్రం ఉమారాణి , గోపతి సైదులు సఫియా , కుమారులు విగ్నేష్ , గణేష్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ తదితరు పాల్గొన్నారు .









## అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**

**- ప్రతి విద్యార్థికి అపార్ నెంబర్ జనరేట్ చేయాలి**

**- విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం, ఆగస్టు 28, ప్రభాతవార్త :**

అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాల పంపిణీ, అపార్ రిజిస్ట్రేషన్, ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ తదితర అంశాలపై అదనపు కలెక్టర్, మండలాల వారీగా సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో ఏక రూప దుస్తులు మొదటి జత రాని కొత్త విద్యార్థుల జాబితా, రెండవ జత రాని విద్యార్థుల వివరాలు అందించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏక రూప దుస్తులు రెండు జతలు పంపిణీ చేసినప్పటికి ఆన్ లైన్ నమోదులో సాంకేతిక సమస్యలు వస్తున్నాయని, వీటిని గుర్తించి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ పూర్తి చేయాలని, ఈ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న పాఠ్య పుస్తకాల స్టాక్ అంతర్గతంగా అడ్జెస్ట్ మెంట్ చేసుకోవాలని, కొత్తగా చేరిన విద్యార్థులకు కూడా పాఠ్య పుస్తకాలు అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు.రాబోయే సమీక్ష నాటికి ఎం.ఐ.ఎస్. కోఆర్డినేటర్, సి.ఆర్.పి.లు, మండల విద్యా శాఖ అధికారి సమన్వయం చేసుకుంటూ సాంకేతిక అంశాలు పరిష్కరించి పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పంపిణీ వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు జవాబుదారీతనంతో పని చేయాలని, విద్యార్థుల వారీగా వివరాలు జిల్లా లాగిన్ లో నమోదు అయ్యేలా సీఎంఓ పర్యవేక్షించాలని అన్నారు. మండల విద్యా శాఖ అధికారులు పూర్తి బాధ్యత తీసుకొని వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులు, విద్యార్థుల పెండింగ్ ఎఫ్.ఆర్.ఎస్. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పాఠశాలలకు విద్యార్థులు గైర్హాజరైతే రెగ్యులర్ ఫాలో అప్ ఉండాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అపార్ నెంబర్ జనరేట్ చేయాలని అన్నారు. విద్యాశాఖ పరిధిలో పదోన్నతులు లభించిన ఉపాధ్యాయులు, సిబ్బంది రిలీవ్, నూతన వర్క్ ప్లేస్ జాయినింగ్ పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో అవసరానికి మించి టీచర్లు ఉన్న పాఠశాల జాబితా, టీచర్ల జాబితా తయారు చేయాలని అన్నారు. జిల్లాలో పదోన్నతులు కారణంగా ఏర్పడిన ఖాళీలలో, అవసరమున్న పాఠశాలల్లో ఈ టీచర్లను అడ్జస్ట్ చేస్తూ సెప్టెంబర్ లో ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, మండల విద్యా శాఖ అధికారులు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు, ఏపిఎంలు, సిఆర్పిలు, ఏఎస్ఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో అపార నష్టం విలవిలలాడిన కౌలు రైతు

***కల్లూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త:***

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కప్పల బంధం గ్రామంలో కౌలు రైతు రాములు నాలుగు ఎకరాల సాగులో బీర, బెండ, దోస, బుడమ, గోరు చిక్కుళ్ళు వంటి కూరగాయల పంటలు సాగు చేస్తున్నాడు. ఈ క్రమంలో గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు అధిక నష్టం వాటిల్లింది. నాలుగు ఎకరాలలో కూరగాయల సాగు ఆర్గానిక్ పంటలతో మంచి కూరగాయలను అందించాలని సంకల్పంతో చేపట్టిన సాగుకు అధిక వర్షం, గాలి దుమారానికి బీరకాయల పంటలు నేలమట్టమయ్యాయి. కౌలు రైతులను ఆదుకోవాలని, కూరగాయల రైతులకు చేయూతను అందించాలంటూ జిల్లా ఉద్యమ శాఖ అధికారులకు తన ఆవేదన వ్యక్తం చేస్తు వేడుకొంటున్నాడు.






## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి

**ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:**

గురువారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి అఖిల గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన డిస్ట్రిక్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు , జనరల్ సెక్రెటరీ గద్దల దిలీప్, వైస్ ప్రెసిడెంట్ మోత్కూరి విజయశాంతి మేకల నవీన్ కుమార్ , రీజుజు లక్ష్మి, పొన్నెకంటి నరసింహారావు, ఇందిర లు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ మార్కెట్ చైర్మన్ మానుకొండ జన్మదిన వేడుకలు

**- హాజరైన మార్కెట్ చైర్మన్ హనుమంతరావు, మండల కాంగ్రెస్ శ్రేణులు**

**రఘునాధపాలెం ఆగస్టు 28 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ జన్మదిన వేడుకలు ఖమ్మంలోని ఆయన నివాసంలో గురువారం ఘనంగా జరిగాయి. జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా ప్రస్తుత మార్కెట్ చైర్మన్ వి హనుమంతరావు తో పాటు రఘునాధపాలెం మండలం చెందిన 37 గ్రామపంచాయతీలకు సంబంధించిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకొచ్చిన కేక్ లు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ కార్యకర్తలు ఉద్దేశించి మానుకొండ రాధా కిషోర్ మాట్లాడుతూ.. త్వరలో సర్పంచ్, ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మండల కాంగ్రెస్ కార్యకర్తలు సమిష్టిగా పనిచేసే ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు సూచించారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటిని వెంటనే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దగ్గర తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లేకుండా పదేళ్లపాటు కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పార్టీ బలోపేతం కోసం కృషి చేశానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు రెండు లక్ష రుణమాఫీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూక్య భాష, ఆత్మ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, బండి నాగేశ్వరరావు, బండి వెంకన్న, బుచ్చిబాబు, దుంపటి నాగేష్, నర్సి రెడ్డి, కోటేష్ నాయక్, ప్రేమ్ కుమార్ పూర్ణచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పాయం సుడిగాలి పర్యటన

**- సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలు**

**- వాటర్ ట్యాంక్‌లకు శంకుస్థాపనలు**

**- పంచాయితీ కార్యాలయం ఓపెనింగ్**

అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 28:



ఆశ్వాపురం మండలంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా పలు నూతన సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవం, వాటర్ ట్యాంక్ లకు శంకుస్థాపనలు, నూతన గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని తురుమల గూడెం, రామచంద్రాపురం, మల్లెల మడుగు గ్రామాలలో 47 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లకు ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు, అలాగే రామమచంద్రాపురం పంచాయితీ లో 20 లక్షల రూపాయలతో నూతన వాటర్ ట్యాంక్ కు శంకుస్థాపన



చేశారు. అనంతరం 20 లక్షల అంచనా వ్యయం తో నిర్మించిన రామచంద్రాపురం పంచాయితీ కార్యాలయం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్నటువంటి పథకాలను ప్రజలందరూ సద్వినియోగ పరుచుకోవాలని తెలియపరిచారు. ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి పేదవాని కి సన్నబియ్యం అందించటం, ఫ్రీ కరెంటు, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెండు లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, 500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి మహోన్నతమైన పథకాలను ప్రతి పేదవాడు సద్వినియోగ పరుచుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమం లో తహాశీల్దార్ మణిధర్, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, ఎంపిఓ ముత్యాలరావు, డిఈ వెంకటేశ్వర రావు, సిడిపిఓ రేవతి, ఐటీడీఏ ఎఈ వెంకటేశ్వర రావు, నెల్లిపాక పీఎసిఎస్ చైర్మన్ తుక్కాని మధుసూదన్ రెడ్డి, పార్టీ నాయకులు ఒరుగంటి రమేష్, గాదె కేశవరెడ్డి, బూరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెల్లం వీరభద్రం, కొండలరావు, అనిల్, గొల్లపల్లి నరేష్, వంకా సత్యనారాయణ, తదితరలు పాల్గొన్నారు.




# హైలెవెల్ బ్రిడ్జిను ప్రారంభించిన పాయం

అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 28 :



రామచంద్రపురం, ఇరవెండి గ్రామాల మధ్య ఒక కోటి 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన హై లెవల్ బ్రిడ్జిని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రామచంద్రపురం, ఇరవేండి మధ్య వర్షాకాలంలో రైతులు, గ్రామస్తులు రాకపోకలకు చాలా ఇబ్బంది పడుతున్న విషయాన్ని గ్రహించి వెంటనే ఈ యొక్క బ్రిడ్జి పనులకు నిధులు మంజూరు చేసి పనులు ను పూర్తి చేసి రైతులు, గ్రామస్తుల ఎన్నో సంవత్సరాలుగా పడుతున్న ఇబ్బందులను ఈ హైలెవెల్ బ్రిడ్జి ద్వారా తొలిగాయన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మణిధర్, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ డి ఈ వెంకటేశ్వరరావు సిడిపిఓ రేవతి, ఐటీడీఏ ఏఈ వెంకటేశ్వరరావు ,ప్రభుత్వ అధికారులు, పిఎసియస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి మండల నాయకులు ఒరుగంటి రమేష్, గాదే కేశవరెడ్డి, బురెడ్డి వెంకట్ రెడ్డి, చుంచు ఏకాంబరం, మాదిరెడ్డి వెంకట రెడ్డి మొగిళ్ళ పెదవీరారెడ్డి, తెల్లం వీరభద్రం వంక సత్యనారాయణ మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వెంటనే యూరియా సరఫరా చేయాలి

పినపాక, ప్రభాతవార్త, ఆగష్టు 28:

రైతులకు కోరత లేకుండా యూరియాను వెంటనే సరఫరా చేయాలని కోరుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం వినతి పత్రం అందజేశారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ మిర్చి, వరి, పత్తి మొక్కజొన్న, ఆకు కూరలు, కూరగాలు, ఇతర పంటలు సాగు చేసుకుంటున్న రైతులకు యూరియా సకాలంలో సరఫరా చేయకపోవడం వలన రైతులు నష్టాలభారిన పడే పరిస్థితులు ఏర్పడ్డాయని, అప్పులు చేసి సాగు ప్రారంభించిన రైతులకు యూరియా అందకపోవడంతో దిగుబడి తగ్గి పూర్తి స్థాయిలో నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం రైతాంగాకి సరిపడ 10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేసి చేతులు దులుపుకుందని, రాష్ట్రంలో యూరియా కొరత ప్రమాదకర స్థాయికి చేరుకోవడంతో రైతన్నలు ఆందోళనలకు గురి అవుతున్నారని తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రైతాంగానికి సరిపడ డిమాండ్ అనుగుణంగా యూరియా సకాలంలో సరఫరా చేసి రైతులను



ఆదుకోవాలన్నారు. యూరియా పంపిణీలో అవినీతి, పైరవీలు, దళారీ వ్యవస్తను అదుపుచేసి ప్రతీ రైతుకు యూరియా అందించాలని, పూర్తి సబ్సిడీతో ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ పరికరాలు అందించాలని ఏఐకెఎస్ అనుబంద తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మండల తహశీల్దార్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు గడ్డం మనోహర చారి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి తోగటి కుమార్, సిపిఐ జిల్లా నాయకులు పత్తిపాటి నాగేశ్వరావు, సిపిఐ మండల కార్యదర్శి, పద్మనాభ రాజు, సిపిఐ జాయింట్ సెక్రటరీ గడ్డం వెంకటాచారి, రైతు సంఘం మండల కార్యదర్శి మన్యం ఐలయ్య, వర్స నరసింహారావు, గురజాల సుబ్రహ్మణ్యం, రమణాచారి, తంగేళ్లపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఇటుకలు అందించేందుకు చర్యలు

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు28 :** తక్కువ ఖర్చుతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నాణ్యమైన ఇటుకలను అందించేందుకు ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆయన గురువారం మణుగూరులోని బీటీపీఎస్ వద్ద ఫ్లైయాష్‌తో తయారుచేస్తున్న ఇటుకలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇందిమ్మ ఇండ్ల నిర్మాణాలకు నాణ్యమైన ఇటుకలను అందించేందుకు ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నట్లు ఇందులో భాగంగానే ఇటుకల తయారీ విధానాన్ని, నాణ్యతను పరిశీలించడం జరిగిందన్నారు. ఫ్లైయాష్ వినియోగం ద్వారా పర్యావరణానికి మేలుజరుగుతుందన్నారు. జిల్లాలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవసరమైన ఇటుకలను తయారుచేసి అందజేయవచ్చునన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, ఉపాధిహామీ పథకంలో అధిక నాణ్యత కలిగిన నిర్మాణ సామర్థ్యాన్ని అందించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఇసుక, సిమెంటు, ఫ్లైయాష్, మట్టి మిశ్రమాలతో ఇటుకల తయారుచేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ధరలో నాణ్యమైన ఇటుకలు అందించవచ్చునన్నారు. ఈ నెల 30న బీటీపీఎస్‌లో మూడు మిషన్ల ద్వారా వివిధ మిశ్రమాలతో నాణ్యమైన ఇటుకలు తయారుచేసే విధానంపై శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, ఔత్సాహికులు పెద్దఎత్తున పాల్గొని శిక్షణ పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో బీటీపీఎస్ చీఫ్‌ఇంజనీరు బి.బిచ్చన్న, మణుగూరు తహశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ ముసాయిదాలో అభ్యంతరాలుంటే తెలియజేయండి

**- ఎంపిడివో సునీల్ కుమార్**

పినపాక, ప్రభాతవార్త, ఆగష్టు 28:

మండల పరిదిలోని 23 గ్రామ పంచాయితీలలో ఎన్నికల పోలింగ్ కేంద్రముల ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఎంపీడీవో సునీల్ కుమార్ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం అయన మాట్లాడుతూ ఓటర్ ముసాయిదా జాబితాను మండల ప్రజా పరిషత్ నోటీసు బోర్డ్ నందు, గ్రామపంచాయతీ కార్యాలయాలలో సైతం ప్రచురించామని తెలియజేశారు. పోలింగ్ కేంద్రముల ఏర్పాటు విషయములో ముసాయిదా ఓటర్ల జాబితాల ఏమైనా



అభ్యంతరములు ఉన్న ఆగష్టు 30 వరకు సహాయ జిల్లా ఎన్నికల అధికారికి లేదా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండల ప్రజా పరిషత్ అధికారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరారు.

# యూరియా పరఫరా పెంచి రైతులకు అందజేయాలి

**-సీపీఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు28 :

కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు యూరియా సరఫరా పెంచి రైతులందరికీ అందించాలని సీపీఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లా రెడ్డి అన్నారు. ఆయన గురువారం సీపీఐ అనుబంధ రైతుసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా బ్లాక్ మార్కెట్‌లో యూరియా అధికధరలకు అమ్ముతున్నారని, దీన్ని నివారించేందుకు రాష్ట్రప్రభుత్వం పెద్దఎత్తున చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.



అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, జక్కుల రాజబాబు, మంగి వీరయ్య, కుటుంబరావు, యడారి రమేష్, బిక్షం, జీవీ, సమ్మక్క, నిర్మల, సుజాత, తోట రమేష్, సర్వర్, వేర్పుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీం వర్కర్లందర్నీ పర్మినెంట్ చేయాలి

**-ఐఎఫ్‌టియు జాతీయ ఉపాధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు**



**ఇల్లందు అర్బన్, ఆగస్టు 28, ప్రభాతవార్త :**

కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్,స్కీమ్ వర్కర్లందర్నీ పర్మినెంట్ చేయాలని,కనీస వేతనాలు అమలు చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు)జాతీయ ఉపాధ్యక్షులు సాధినేని వెంకటేశ్వరరావు(ఎస్ వి)డిమాండ్ చేశారు. గురువారం ఇల్లెందు ఐఎఫ్టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏరియా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో సింగరేణి,ఎన్టీపీసీ,ఎఫ్ సి ఐ,ఈసీఐఎల్,బిడిఎల్, బిహెచ్ఇఎల్, గ్రామపంచాయతీ, మున్సిపల్,ప్రభుత్వ హాస్పిటల్స్ ఇతర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ అవుట్సోర్సింగ్ కార్మికులతో పాటు స్కీం వర్కర్స్ అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కనీస వేతనాలు లేక,ఉద్యోగ భద్రత లేక పని గంటల భారంతో,పని స్థలాల్లో రక్షణ లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్లలో గత పది,పదిహేను సంవత్సరాలుగా కనీస వేతనాల జీవోలు విడుదల కాలేదని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వడంలో పాలకులు వైఫల్యం చెందారని విమర్శించారు. రాష్ట్రంలో వేలాది పరిశ్రమలు అత్యంత ప్రమాదకర స్థితిలో నిర్వహిస్తుండడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ 7న హైదరాబాద్లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న సదస్సుకు కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఐఎఫ్టియు ఇల్లెందు ఏరియా కమిటీ అధ్యక్షులు రావూరి ఉపేందర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొక్కు సారంగపాణి,జె. సీతారామయ్య,జిల్లా సహాయ కార్యదర్శిఎండి. రాసుద్దిన్,జిల్లా ఉపాధ్యక్షులు డి.ప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్, ఏరియా కార్యదర్శి డి. మోహన్ రావు,టియుఎం చారి మురళి,డి.నూనేశ్వరరావు, సుధాకర్,మహేందర్,సింగారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యురియా కోసం రాస్తా రోకో చేసిన రైతులు



**ఇల్లందు అర్బన్, ఆగస్టు 28, ప్రభాతవార్త :**

సకాలంలో రైతులకు అందించాల్సిన యూరియాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించలేదని రైతులకు యూరియా అందించడంలో రెండు ప్రభుత్వాలు విభజించింది అని రైతులు యూరియా కోసం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్, సిఐటీయు, సిపిఎం నాయకులు మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్లో పంటలకు ఎరువుల వాడకం చివరి దశకు వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత నివారించడంలో పాలకులు విఫలమయ్యారని రైతులు నిద్ర మాని ఆహారం నీళ్ల లేకపోయిన పడిగాపులు కాస్తూ ఎరువుల కోసం క్యూ లైన్ లో నిలబడ్డ సరిపడినన్ని ఎరువులు లభించడం లేదని రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎస్ ఏ నబి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ప్రజాపంధా జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు అన్నారు. ఇంకా ఎన్ని రోజులు ఈ కొరత కొనసాగుతుందని నిలదీశారు. రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం సరికాదని కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాలని వివక్షత వదిలివేయాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో పోరాడి తగిన ఎరువులు తెప్పించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే యాకూబ్ షావలి ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు సిపిఐ ఎం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్, సిఐటియు మండల కార్యదర్శి తాళ్లూరి కృష్ణ మన్యం మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల రాస్తారోకో..

**- మద్దతు తెలిపిన ఎర్రజెండాలు..**

**- సర్ది చెప్పి యూరియా ఇప్పించిన ఎమ్మెల్యే..**



**ఇల్లందు అర్బన్, ఆగస్టు 28, ప్రభాతవార్త:**



యూరియా కోసం రైతులు ఇల్లందు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు రోజు వస్తూ ఉన్నారు. అయినా యూరియా దొరకకపోవడంతో విసిగి వేసారి పోయిన రైతులు గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రాస్తారోకో నిర్వహించారు. వారం రోజులుగా యూరియా సరఫరా లేదని చెబుతూ మార్కెట్ యార్డ్ చుట్టు తిప్పించుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు రోజులు క్రితమే యార్డులోని గోదాం లో యూరియా బస్తాలు ఉన్నాయని, అయితే తెల్లారేసరికి ఎలా మాయమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే యూరియా అందించాలని రైతులు నినదించారు. గంటపాటు రాస్తారోకో చేయడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. సమాచారం అందుకున్న సిఐ సురేష్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు రాస్తారోకో ప్రాంతానికి చేరుకున్నారు. రైతులతో చర్చించి మార్కెట్ యార్డ్ కి తీసుకువెళ్లారు. అనంతరం రైతులకు ఒక్కో యూరియా బస్తాను అందించి శాంతింప చేశారు. రైతుల ఆందోళనకు సిపిఎం, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నేతలు మద్దతు తెలిపారు.



## కోతుల బెడదను అరికట్టాలి



**ఇల్లందు అర్బన్, ఆగస్టు 28, ప్రభాతవార్త :**

ఇల్లందు పట్టణంలో సంచరిస్తున్న కోతుల బెడదను అరికట్టాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కాశబోయిన సారయ్య మాట్లాడుతూ పట్టణంలో కోతుల సంచారం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇంట్లో పనులు చేసుకోవాలన్న, వ్యక్తిగత పనుల నిమిత్తం మార్కెట్ కు వెళ్లి ఇంటికి వచ్చేంతవరకు భయం భయంగా వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి కోతుల బెడదను అరికట్టాలని కోరారు. స్పందించిన కమిషనర్ ఈ వారం రోజుల్లో కోతులను పట్టేందుకు టెండర్ ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుందని తెలిపార న్నారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, సిపిఐ ఇల్లందు పట్టణ మండల కార్యదర్సు లు బాస శ్రీనివాస్, బొప్పిశెట్టి సత్యనారాయణ, సిపిఐ నాయకులు ఉడుత ఐలయ్య, జె. మోజేసే, నిమ్మల రాము, ఆలెం రాఘవేంద్రరావు, బొల్లి కొమరయ్య, దారావత్ రాందాస్, కల్తీ రామ్మూర్తి, కొత్తపెల్లి సాంబమూర్తి, కే పీరయ్య, కే రాజయ్య పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## భవన నిర్మాణ కార్మికుల సదస్సు కరపత్రాలు ఆవిష్కరణ

**ఇల్లందు అర్బన్, ఆగస్టు 28, ప్రభాతవార్త:**



సెప్టెంబర్ 1న ఇల్లెందులో జరుగు ఐఎఫ్టియు అనుబంధ భవన నిర్మాణ కార్మికుల మండల స్థాయి సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో కరపత్రాలను ఆవిష్కరించి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం(ఐ ఎఫ్ టి యు)జిల్లా ప్రధాన కార్యదర్శి రావూరి ఉపేందర్ రావు మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలను ప్రభుత్వం సక్రమంగా అమలు చేయడం లేదని విమర్శించారు.భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై సెప్టెంబర్ 1న ఇల్లెందులో నిర్వహించే సదస్సుకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శేఖర్, రమేష్,సందీప్,కోటేష్ వినోద్,వెంకటేష్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియా అందజేయాలి

**ఇల్లందు అర్బన్, ఆగస్టు 28, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా రైతాంగానికి సరిపడా యూరియా సరఫరా చేయాలని సిపిఐ అనుబంధ రైతు సన్ఘఘ ఆధ్వర్యంలో గురువారం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమంలో భాగంగా మండలంలోని రైతులందరికీ సరిపడా యూరియా అందించాలని ఇల్లందు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలోసిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలంలో వరి పత్తి మిర్చి మొక్కజొన్న ఆకుకూరలు కూరగాయలు ఇతర పంటలు సాగు చేసుకుంటున్న రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయాలని లేని పక్షంలో రైతులు నష్టాల బారిన పడే పరిస్థితిలు ఏర్పడతాయని అప్పులు చేసి సాగు ప్రారంభించిన రైతులకు యూరియా అందకపోవడంతో దిగుబడి సన్నగిల్లి భారీ స్థాయిలో నష్టపోయి అప్పుల ఊబిలో కూలికిపోయే పరిస్థితి ఏర్పడుతుందని తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి సరిపడా 10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేసి చేతులు దులుపుకుందని దీంతో రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని రైతుల ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, సిపిఐ ఇల్లందు పట్టణ మండల కార్యదర్సు లు బాస శ్రీనివాస్, బొప్పిశెట్టి సత్యనారాయణ, సిపిఐ నాయకులు ఉడుత ఐలయ్య, జె. మోజేసే, నిమ్మల రాము, ఆలెం రాఘవేంద్రరావు, బొల్లి కొమరయ్య, దారావత్ రాందాస్, కల్తీ రామ్మూర్తి, కొత్తపెల్లి సాంబమూర్తి, కే పీరయ్య, కే రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా వినాయకచవితి వేడుకలు

### కొలువుదీరిన గణనాదులు

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 28 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట మండల వ్యాప్తంగా బుధవారం వినాయకచవితి పర్వదినాన్ని భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. భక్తులు ఏర్పాటు చేసిన వివిధ రకాల మండపాల్లో వివిధ రూపాలలో బొజ్జగణపయ్యలు కొలువుదీరారు. వినాయక చవితి పండుగ పురస్కరించుకొని స్వామివారికి వివిధ రకాల పూలతో, పత్రి, ఫలాలతో ఇళ్ళ వద్ద గణపతి విగ్రహాలను ప్రతిష్టించి పూజా కార్యక్రమాలను జరిపారు. పట్టణంలో బస్టాండ్ సెంటర్ వద్ద శ్రీ లక్షి ్మగణపతి ఆలయం వద్ద గణపతి మాల ధరించిన దాదాపు 30మంది స్వాములచే ఉత్సవ స్వామివారు కొలువుదీరారు. ఈ నేపధ్యంలో ఆలయంలో గణపతి పూజను వైభవోపేతంగా నిర్వహించారు. అదే విధంగా రింగ్‌రోడ్ సెంటర్, పాత ఆంధ్రాబ్యాంక్ ఎదురు వీధి, గౌడబజార్, కాళింగుల బజార్, మంగళబజార్, శ్రీ వాస వికన్యకాపరమేశ్వరి దేవాలయం, గాంధీబొమ్మ సెంటర్, కోనేటిబజార్, ట్రేడెవర్స్ కాలనీ, అటెండర్ కాలనీ, సీతారామరాజు కాలనీ, ఫైర్ కాలనీ తదితర ప్రాంతాలతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహించారు. అంతే కాకుండా అంబేద్కర్‌నగర్‌లో మొట్టమొదటి సారిగా గణేష్‌ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుపుతున్నారు.

## యూరియా కొరత లేకుండా చూడాలి

### సకాలంలో రైతులకు యూరియా అందించాలి

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 28 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా చూడాలని, సకాలంలో రైతులకు యూరియా అందించి సమస్యను సత్వరమే తీర్చాలని కోరుతూ సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం మండల తహసిల్దార్‌కి సమస్యలతో డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. సకాలంలో పంటలకు అవసరమయ్యే యూరియా సరఫరాచేయటంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం పట్ల రైతాంగం తీవ్ర ఆగ్రహంతో ఉంది.యూరియా కొరతను యుద్ధ ప్రాతిపదికన తొలగించటానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. యూరియా కొరతను అడ్డుపెట్టుకొని అనేక చోట్ల బ్లాక్‌లో ప్రైవేట్ వ్యాపారులు బస్తాకు 70!! దాకా అదనంగా వసూలు చేస్తూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారన వీరినీ రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. రామగుండం ఎరువుల కర్మాగారాన్ని సత్వరం మరమత్తు చేసి యూరియా కొరతను తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలను చేపట్టాలని అన్నారు. పలు పంటల సాగు ముమ్మరంగా కొనసాగుతున్న సమయంలో యూరియా కొరత వల్ల రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సమస్యను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గన్నిన రామకృష్ణ, అశ్వారావుపేట మండల రైతు సంఘం నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, సిపిఐ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అంకంపాలెంలో మండపంలో ఎమ్మెల్యే జారె పూజలు

**దమ్మపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త:**



దమ్మపేట మండల పరిధిలోని అంకంపాలెంలో వినాయకచవితి సందర్భంగా ఏర్పాటుచేసిన గణనాధున్ని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు. గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాక రమేష్, వాడె వెంకట్రావు, తాటి రాము, పొట్టా వెంకట్రావు, కోండ్రు శ్రావణ్, గౌతమ్, ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## నీటి వరద బీభత్సం

### మురుగు నీటితో కంపు కొడుతున్న హరిజనవాడ

### నీట మునిగిన పాఠశాల ఆవరణ

**దమ్మపేట రూరల్ ఆగస్టు 28 ప్రభాతవార్త :**



గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షానికి మండల పరిధిలోని అప్పారావుపేట పాఠశాల ఆవరణ, హరిజనవాడ నీట మునిగాయి. పామాయిల్ ఫ్యాక్టరీ నుంచి వచ్చే వరద నీటితో కంపు కొడుతున్నది. భారీ వర్షం పడినప్పుడల్లా అప్పారావుపేట పామాయిల్ కర్మాగారం వైపు నుండి వచ్చే వరదనీరు ఊరిలోకి ప్రవేశించి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుంది. ముఖ్యంగా గ్రామంలోని హరిజనవాడకు వరద నీరు వచ్చి కాలనీవాసులను అస్తవ్యస్తం చేస్తుంది. వర్షాకాలంలో ప్రతి సంవత్సరం సమస్య పునరావృతం అవుతుండడంతో గ్రామస్తులు పామాయిల్ ఫ్యాక్టరీ చైర్మన్ కు గతంలో విన్నవించారు. ఫ్యాక్టరీ నుండి వచ్చే వరద నీరు ఆగేందుకు 200 మీటర్ల డ్రైనేజ్ నిర్మాణం చేపట్టి దానికి రూ: 30 లక్షల రూపాయలతో పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అధికారులు ఇచ్చిన హామీ నెరవేర్చకపోవడంతో మళ్లీ అదే సమస్య పునరావృతం అయింది.ఎప్పటిలా నీరు నిలవడంతో గ్రామస్తులు మళ్లీ కష్టాలు భరిస్తున్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కూడా వర్షపు నీరు చేరి ఆవరణలో నీరు నిలవడంతో విద్యార్థులు చదువుకోవడంలో ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. నీటి నిల్వ కారణంగా వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పామాయిల్ ఫ్యాక్టరీ నుంచి వచ్చే వరద కంపు కొడుతుండటంతో రోగాల బారిన పడుతున్నామని ఈ సమస్యకు అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అమరవీరులకు నివాళి

**దమ్మపేట రూరల్ ఆగస్టు 28 ప్రభాతవార్త :**

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరులకు సుందరయ్య భవన్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఉద్యమంలో ప్రాణాలర్పించిన సత్తెనపల్లి రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన రెడ్డి చిత్రపటాలకు మండల సీనియర్ నాయకులు దొడ్డ లక్షీ ్మనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం జరిగిన కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2000 సంవత్సరంలో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో బషీర్బాగ్ లో విద్యుత్ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో కాల్పుల్లో మృతి చెందిన అమరవీరులకు నివాళులర్పించారు.మిత్రపక్షాల పోరాటంతో నేటికి విద్యుత్ ఛార్జీలు పెంచడానికి ప్రభుత్వాలు సాహసం చేయటం లేదన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కొప్పుల శ్రీనివాసరావు, కొలిగిపోగు శ్రీనివాసరావు, సిహెచ్ బ్రహ్మయ్య, మురహరి రఘు, తోడెం పవన్ కుమార్, కానూరు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## విఘ్నేశ్వర పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె

### ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలి

**దమ్మపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని గండుగులపల్లిలో వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని విఘ్నేశ్వర పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన మండపలో సతీసమేతంగా పాల్గొన్న ఎమ్మెల్యే జారె స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా జారె మాట్లాడుతూ మహా



గణపయ్య అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి సుఖశాంతులు ఆయురారోగ్యాలు కలిగించాలని రైతులకు మంచి పంటలు విద్యార్థులకు మంచి చదువులు యువతకు ఉజ్వల భవిష్యత్తు ఇవ్వాలని మనసారా కోరుకుంటున్నానన్నారు. వినాయకచవితి సందర్భంగా మండపాల వద్ద జాగ్రత్తలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పలువురు నాయకులు ఎమ్మెల్యేను కలుసుకోగా వారికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది

### ఎంపిఓలతో ఎమ్మెల్యే జారె సమీక్ష సమావేశం

**దమ్మపేట/అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలపై ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, అన్నపరెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాల ఎంపీడీఓలతో కలిసి పరిస్థితిని సమీక్షి ంచారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. వర్షాల కారణంగ ఏర్పడిన పరిస్థితులను ఎదుర్కోవడానికి అధికారులు పలు కీలక చర్యలు తీసుకుంటున్నారు. వరద నీరు ఉధృతంగా ప్రవహించే రోడ్ల పైన వాహనాలను అనుమతించవద్దని పోలీస్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయని, సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. రెస్క్యూ ఆపరేషన్ టీమ్‌లు కూడా సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అవసరమైతే, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించి, వారికి భోజనం, వసతి, వైద్య సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు, చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు ఆయా మండలాల అధికారులతో మాట్లాడుతూ పరిస్థితిని సమీక్షి స్తున్నట్లు తెలిపారు.



# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**-పగిడేరు వాగు వరద ప్రవాహన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

కొణిజర్ల ఆగస్టు 28 ప్రభాత వార్త:



అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. బుధవారం కొణిజర్ల మండల పరిధిలో లాలాపురం, తీగలబంజర వద్ద గల పగిడేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తూ పొంగి పల్లిపాడు, ఏన్కూర్ ప్రధాన రహదారి వంతెనపై ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోవడంతో ఇట్టి వరద ప్రవాహన్ని స్థానిక జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. ఈ సందర్భంగా పలు సూచనలు అందించి, మాట్లాడుతూజిల్లాలో గత రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతోనీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని అన్నారు. ఎవరు కూడా చేపాల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. ఇవాళ కూడా ఇదే పరిస్థితులు వుండే అవకాశం ఉందని వాతావరణం శాఖ హెచ్చరికల నేపథ్యంలో వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111, కలెక్టర్ ఆఫీస్ టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ నెంబరు 9063211298 సమాచారం ఆందిచాలని సూచించారు. ఇప్పటికే చెరువులు, వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు. అదేవిదంగా ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా మున్నేరు వరద ఉధృతి పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ప్రజలు కూడా అపప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిచారు.

# ఇందిరమ్మ కాలనీలో వరద సమస్యపై సిపిఐ(ఎం) ఆందోళన

**తక్షణమే వరద ముంపు నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్**

వైరా ఆగస్టు 29 ప్రభాతవార్త:

వైరా ఇందిరమ్మ కాలనీలో వరద నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ(ఎం) పార్టీ సుందరయ్య నగర్ శాఖ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కమిటీ సభ్యులు, సుందరయ్య నగర్ శాఖ కార్యదర్శి నాగుల్ పాషా మాట్లాడుతూ గతంలో అనేకసార్లు గత ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఇప్పటి వరకు శాశ్వత పరిష్కారం సాధించలేదని విమర్శించారు. ప్రతి సంవత్సరం వరద వచ్చినప్పుడు కేవలం పునరావాసం కల్పించడమే జరుగుతోందని, కానీ నల్ల చెరువు వద్ద శాశ్వత వరద నివారణ చర్యలు చేపట్టకపోవడం ప్రజల సమస్యలను మరింత పెంచుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం కరకట్ట నిర్మాణానికి చర్యలు చేపట్టాలని సిపిఐ(ఎం)పార్టీ డిమాండ్



చేస్తుంది. లేదంటే ప్రజలతో కలిసి ఉధృతమైన ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు ఈ పరిశీలన కార్యక్రమంలో పార్టీ వైరా పట్టణ కమిటీ సభ్యురాలు బొంతు సమత, ప్రసాద్, భూక్యా వెంకట్, మీరాబీ పాల్గొన్నారు.

# అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలి

**అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య**

కామేపల్లి, ఆగష్టు 28 ప్రభాత వార్త:

ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సి న బాధ్యత అధికారులపై ఉందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గురువారం కామేపల్లి రైతు వేదికలో మండల స్థాయి అధి కారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షా కాలంలో గ్రామాలు పరిశుభ్రం గా ఉండాలని అందుకు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వైద్యాధికారులు, సిబ్బంది గ్రామాల్లో నిత్యం పర్యటించా లని, ప్రజల సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుం డా అన్ని చర్యలు తీసుకోవాల ని కోరారు. అన్ని శాఖల అధికా రులు గ్రామాల్లో నివాసం ఉండి వర్షాకాలంలో కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని ఆదేశించారు. లేకుంటే అధికారులపై తగు చర్యలు తప్పవని హెచ్చరించా రు. రైతులకు వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండి వారికి సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు అందించాలని కోరారు. రైతాంగానికి నాణ్యమైన విద్యుత్ అందించాలని గ్రామాల్లో వినియోగదారులకు పంట పొలాల్లో రైతులకు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా విద్యుత్ అధికారులు అవగాహన కల్పించాలని కోరారు. చెరువులు, కుంటలు నిండి రైతుల పంట పొలాలు మునిగిపోయాయని అలాంటి వాటిని గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపాలని వ్యవసాయ అధికారులను కోరారు. గ్రామాల్లో స్వచ్ఛమైన తాగు నీరును అందించడానికి ఆర్డబ్ల్యూఎస్ అధికారులు కృషి చేయాలని, అదేవిధంగా ఇరిగేషన్ అధికారులు ఎప్పటికప్పుడు చెరువులను పరిశీలించాలని సూచించారు. వర్షాకాలంలో పి ఆర్, ఆర్ అండ్ బి, హౌసింగ్, ఐకెపి, ఉపాధి హామీ పథకం అధికారులు తోపాటు ఇతర అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తొలుత ఎమ్మెల్యే కోరం కనకయ్య శాఖల వారీగా అధికారులతో సమీక్షి ంచారు. వాడి వేడిగా సమీక్ష సమావే శం జరిగింది. పలువురు అధికారుల పనితీరుపై ఈ సందర్భంగా ఆగ్రహం కూడా వ్యక్తం చేశారు. కొత్త లింగాలలో యధాతధంగా విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయం, ఏడి పోస్టును కొనసాగించాలని, రఘునాధపాలెం కు తరలిస్తే సహించేది లేదని హెచ్చరించా రు. డిప్యూటేషన్ పై వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తు న్న మండల స్థాయి అధికారుల ను తక్షణమే రిలీవ్ చేయాలని సంబంధిత ఉన్నతాధికారుల ను ఎమ్మెల్యే కనకయ్య ఆదేశించారు. రైతు వేదిక ప్రాంగణంలో ఏవో బి. తారా దేవి, ఏ ఈ ఓ బి. శ్రీ కన్య, రైతులు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధుల భాగస్వా మ్యంతో వివిధ మొక్కలను నాటారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామిరెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, కామేపల్లి, కొండాయి గూడెం సొసైటీ చైర్మన్ లు పుచ్చకాయల వీరభద్రం, డి. హనుమంతరావు, సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, తహసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి. రవీందర్, ఎస్సై బి. సాయి కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, ఏ వో బి. తారా దేవి, మిషన్ భగీరథ గ్రిడ్ విభాగం ఏ ఈ ఈ ఎం. చిరంజీవి, ఆర్డబ్ల్యూఎస్ వర్క్ ఇన్స్పెక్టర్ కె. అంజం రాజు, ఐ బి డి బి. శంకర్, ఏ ఈ ఈ రమేష్, విజయ్ కుమార్, డాక్టర్ శిరీష, ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఏపిఎం మాదాసు వెంకట రామారావు, మండల ప్రజా పరిషత్ పర్యవేక్షకులు తన్నీరు నరేందర్, వివిధ శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.






## మండపాలలో కొలువుతీరిన గణనాథులు

**-వాడ వాడల వినాయకునికి ప్రత్యేక పూజలు**

కారేపల్లి ఆగస్టు 28 ప్రభాతవార్త:



గణాలకు అధిపతి అయిన వినాయకుడు జన్మించిన సందర్భంగా 9 రోజుల పాటు జరుపుకునే గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపాలలో కొలువుతీరిన గణనాథులకు ప్రత్యేక పూజలు బుధవారం ప్రారంభమయ్యాయి. వినాయక చవితి సందర్భంగా తమ పిల్లలకు మంచి విద్యాభ్యాసం సమకూరాలని కోరుతూ ఇళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. గ్రామాల్లో పోటీలు పడి ప్రతి వార్డులోను కూడా మండపాలు ఏర్పాటు చేసుకొని పూజలు నిర్వహించారు. ప్రథమంగా విఘ్నేశ్వరుని పూజించడం వల్ల తాము చేయబోయే పనులలో ఎలాంటి విఘ్నాలు కలగకుండా ఉంటాయని భక్తులు విశ్వసిస్తారు. మండలంలోని మాదారం సీతారామ ఆలయం కారేపల్లి , బీసీ కాలనీ, మాణిక్యారం, గుడి తండా , గాదెపాడు, ఎర్రబోడు, ముత్యాల గూడెం, చీమలపాడు, గాంధీనగర్ తదితర గ్రామాలతో పాటు మండలంలోని మిగిలిన గ్రామపంచాయతీలలో వాడవాడల మండపాలు నిర్మించి , గణేష్ విగ్రహాలను కొలువు తీర్చారు. ఈ సందర్భంగా మండపాలలోని గణేష్ విగ్రహాల వద్ద పలువురు దంపతులు పీటలపై కూర్చొని, అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు . మండపాలలోని ఆ గణనాథున్ని అత్యంత భక్తిశ్రద్ధలతో కొలుస్తూ, ఆట పాటలతో సందడి చేస్తూ, ఈ 9 రోజులు భక్తి పారవశ్యంలో మునిగిపోతారు. పలు గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలను సైతం నిర్వహించి, ఆ గణనాథుడి ఆశీస్సులు పొందుతున్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కారేపల్లి ఎస్ఐ బైరు గోపి**

కారేపల్లి ఆగస్టు 28 ప్రభాతవార్త:



సింగరేణి మండలంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కారేపల్లి ఎస్సై బైరు గోపి సూచించారు మండల వ్యాప్తంగా రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతోనీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని అన్నారు. ఎవరు కూడా చేపాల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరు వులు, వాగులు దాటవద్దని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. కారేపల్లి మాదారం రహదారి మార్గంలో పేరుపల్లి బుగ్గ వాగు సమీపంలో నివసిస్తున్న డబుల్ బెడ్ రూమ్ కుటుంబాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇవాళ కూడా ఇదే పరిస్థితులు వుండే అవకాశం ఉందని వాతావరణం శాఖ హెచ్చరికల నేపథ్యంలో వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, కారేపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ సెల్ నెంబర్8712659141 కు కాల్ చేయగలన్నారు.

## కామేపల్లిలో ఘనంగా గణేష్ ఉత్సవాలు

కామేపల్లి, ఆగష్టు 28 ప్రభాత వార్త:

కామేపల్లి ఎంపీ సెంటర్ లో వినాయక చవితి వేడుకలు భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యా యి. ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు కలిసి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించా రు. కుడుములు, ఉండ్రాళ్ల వంటి నైవేద్యాలను గణనాథు డికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహంకాళి రామనరసింహం, మహంకాళి వినయ్, గొట్టుపర్తి శివాజీ, కోటగిరి రాము, నాగు బండి హనుమంతరావు, ఆర్ఎంపి బి. నరసింహారావు, నాగు బండి సాయి, మాజీ సర్పంచ్ అజ్మీర హరినాయక్, దమ్మాలపాటి శివాజీ, బండి శ్రీనివాసరావు, గాదె నాగయ్య, కేశగాని నాగయ్య, ఖాజా, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, అవధూతేంద్ర భక్తమండలి సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణేష్ మండపాలలో కొలువుదీరిన గణనాథులు...

**- గణేష్ నవరాత్రులు ప్రారంభించిన ఎమ్మెల్యే దంపతులు**



*సత్తుపల్లి ఆగస్టు 28 ప్రభాతవార్త :*

వినాయక చవితి పండుగ పర్వదినాన్నిపురస్కరించుకొని సత్తుపల్లి పట్టణ, మండలంలో పలు గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ లా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపాల్లో గణనాథులు కొలువుదీరారు. ఈ సందర్భంగా వినాయక చవితి పండుగ పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్లు బుధవారం నవరాత్రి ఉత్సవాల్ ప్రారంభించారు. సత్తుపల్లి శ్రీ కోదండ రామాలయ ప్రాంగణంలో సత్తుపల్లి మండల పట్టణ ఆర్యవైశ్య సంఘాలు వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 16వ వాసవి గణపతి నవరాత్రి ఉత్సవాలు డాక్టర్ మట్టారాగమయి దయానంద్ ఆశా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్ట దయానంద్ విజయకుమార్ లుప్రారంభించి ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలను, రాష్ట్రంలోని ప్రజలను అవినాయకుడు చల్లగా చూడాలని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతా చందర్రావు పాల్గొని మహాగణపతి కి విశేష పూజ ల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేదంపతులుమాట్లాడుతూ 12 అడుగుల ఎత్తైన జ్యోతిర్లింగ మహాగణపతి మట్టి విగ్రహం అద్భుతంగా ఉంది అని కమిటీ సభ్యులను కొనియాడారు. గత 16 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం వాసవి క్లబ్ ద్వారా ఏర్పాటు చేస్తున్న నవరాత్రి ఉత్సవాలలో నేను పాల్గొంటున్నాను ఆర్యవైశ్యులంతా ఐక్యమత్యంగా ఈ కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక చింతనతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారణి డాక్టర్ దయానంద అన్నారు . ఈ సందర్భంగా కమిటీ సభ్యులందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఆర్యవైశ్య మండల అధ్యక్షులు వినాయక ఉత్సవ కమిటీ చైర్మన్, వందనపు సత్యనారాయణ పట్టణ అధ్యక్షులు వినాయక ఉత్సవ కో చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్, నీలాద్రి ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గంగిశెట్టి జగదీష్ కుమార్, ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు గుండు ఉమామహేశ్వరరావు, వాసవి క్లబ్ అధ్యక్షులు సరాబు శివనాథ ప్రభు, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ పోలిశెట్టి శ్రీ శివకుమార్, రతికంటి సత్యబాబు గుండు శ్రీనివాసరావు వనమా నాగేశ్వరరావు గాదంశెట్టి సతీష్ కుమార్ గుడిమెట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ప్రసన్న గణపతి మండపాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే... సత్తుపల్లి జేవిఆర్ పార్కు, డబల్ బెడ్ రూమ్ వద్ద గల శ్రీ ప్రసన్న గణపతి మండపం నవరాత్రి ఉత్సవాలను, జేవియర్ పార్క్ ఎదురుగా ఉన్న గణపతి మండపాన్ని, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్లు వినాయక చవితి పండుగ పర్వదిన మైన బుధవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు స్వామివారిని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, గాది చెన్నారావు కమల్ భాష, ప్రసన్న గణపతి కమిటీ బాధ్యులు కూసంపుడి శ్రీనివాసరావు , కమిటీ బాధ్యులు భక్తులు హాజరైన వారిలో ఉన్నారు.





# వర్షాలకు మునిగిన గంగారం యానాదుల కుటుంబాలు..

**- కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే దంపతులు..**

*సత్తుపల్లి ఆగస్టు 28 ప్రభాతవార్త :*



బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుఫాన్ ప్రభావం మూలంగా గత రెండు రోజుల నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు మూలంగా సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలోని గట్టు బజారులో నివసిస్తున్నా యానాదుల కుటుంబాలకు నీరు చారటంతో నీట మునిగాయి. ఈ విషయం తెలుసుకున్న పట్టణానికి చెందిన మండల కాంగ్రెస్ యువ నాయకుడు దాసరి మధు మోహన్ రెడ్డి సూచనలుమేరకు ఆయన బృందం కోలగట్ల చెన్నారావు, కావేటి అప్పారావు, జల్లి పల్లి వాసుదేవరావు, బత్తుల



నారాయణ, బండారు మారేజ్, ఊకే చల్మారావ్, సోయం కోటేశ్వరావు, తదితరులు నీట మునిగిన యానాది కుటుంబాలను గురువారం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో పునరావాసం కేంద్రం ఏర్పాటు చేసి వసతి కల్పించారు. నీట మునిగిన యానాది కుటుంబాలు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయకుమార్లు వచ్చి పరిశీలించి వారికి కావాల్సిన ఏర్పాట్లను చేయాల్సిందిగా గ్రామ యువ నాయకుడు దాసరి మధుమోహన్ రెడ్డి బృందం సభ్యులకు ఎమ్మెల్యే దంపతులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో పున్నం సత్యనారాయణ ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు గ్రామ సెక్రెటరీ సురేష్ రెడ్డి మధుమోహన్ రెడ్డి టీం సభ్యులు పాల్గొన్నారు.

# పెనుబల్లి మండలంలో కుండపోత వర్షం

**- పొంగి పొర్లుతున్న వాగులు, చెరువులు**

**- నిండుకుండలను తలపిస్తున్న లంకాసాగర్ ప్రాజెక్ట్, రాతోని చెరువులు**

**- స్థంబించిపోయిన వేంసూరు మండలానికి పెనుబల్లి మండలానికి మధ్య రాకపోకలు**



*పెనుబల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త:*

అల్పపీడన ప్రభావంతో గత నాలుగు రోజులుగా పెనుబల్లి మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం రాత్రి నుండి భారీ వర్షం కురవడంతో మండలంలోని వాగులు, చెరువులు పొంగి పొర్లుతున్నాయి. డ్రైనేజిలు నిండి రోడ్లపై వరద నీరు ప్రవహిస్తున్నాయి. చెరువులు నిండి జల కళను సంతరించుకున్నాయి. పెనుబల్లి రాథోని చెరువు, లంకాసాగర్ చెరువు నిండు కుండని తలపిస్తున్నాయి. లంకాసాగర్ ప్రాజక్ట్ నీటి సామర్థం 16 అడుగులు కాగా బుధవారం, గురువారం కురిసిన వర్షాలకు 16 అడుగులు మించి వరద నీరు చేరుకోవడంతో అలుగు ప్రవహిస్తుంది. రాథోని చెరువు నీటి సామర్థం దాటి నీరు చేరింది. అలుగుపడి భారీగా వరద దిగువ ప్రాంతాలకు ప్రవహిస్తుంది. సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తిలింగం, వియం బంజర్ ఎస్ఐ ఐబి సిబ్బందితో కలిసి లంకాసాగర్ ప్రాజెక్టు వద్ద నీటి ప్రవాహ పరిస్థితులను పరిశీలించారు. మండలంలోనిభారీ వర్షాలకు జనజీవనం స్థంబించింది. లోతట్టు ప్రాంతాలలోని ఇళ్లలోకి వరద నిండంచేరడంతో ఇబ్బందులకు గురయ్యారు. పలు కాలనీలలో నీరు ప్రవహిస్తుంది. వియం బంజర్ గ్రామంలోని పాత లోతట్టు కాలనీ భారీగా వరద నీరు ప్రవహిస్తుంది. కాలనీ వాసులు బయటకు వచ్చేందుకు నానా యాతనలు పడుతున్నారు. వియం బంజర్ ఎస్సీ కాలనీలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఇళ్లలోకి వరద నీరు చేరడంతో అవస్థలకు గురైయ్యారు. భారీ వర్షాలకు కొన్ని ప్రాంతాలలో వరి పంట నీట మునిగింది. మండల గ్రామంలోని రోడ్లు జలమయమయ్యాయి. భారీ వర్షాల కారణంగా ప్రజలు ప్రమాదంగా ఉండాలని సీఐ ముత్తిలింగం మండల ప్రజలకు సూచించారు. వాగులు, వంకల వద్దకు ఎవరు వెళ్లవద్దని తెలియజేశారు. భారీ వర్షాలతో విద్యుత్ పరికరాల జాగ్రత్తగా వహించాలని కరెంటు స్తంభాలను ముట్టుకోవద్దని సూచించారు. ఇండ్లలో విద్యుత్ పరికరాల పట్ల తగు జాగ్రత్తలతో మెలగాలని వినాయక మండపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా పోలీసు శాఖ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వేంసూరు మండలానికి పెనుబల్లి మండలానికి మధ్య రాకపోకలు స్థంబించిపోయాయి.




# వరద ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే దంపతులు..

**- అధికారుల్ని అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే...**

*సత్తుపల్లి ఆగస్టు 28 ప్రభాతవార్త :*



తుఫాన్ ప్రభావం మూలంగా గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల ప్రభావం మూలంగా సత్తుపల్లి పట్టణంలోని పలు ప్రాంతాల్లో వరద నీరు చేరి ప్రజలకి తీవ్ర అసౌకర్యాలు కల్పించింది. సత్తుపల్లి పట్టణంలో ఏం సూర్ రోడ్డు కాకర్లపల్లి రోడ్డు, సిద్దారం రోడ్డు, లలో భారీ వర్షాల కారణంగా ఎగువ నుంచి భారీగా వరద నీరు రోడ్లపై వస్తుండటంతో ఆయా ప్రాంతాలు రోడ్లు జలమయమయ్యాయి. ఈ వర్షాల ప్రభావం వల్ల తామరచెరువు లోకి ఎగువ నుంచి భారీగా నీరు రావడంతో చెరువు అలుగుపడి పొంగిపోవడంతో దిగువ ప్రాంతం జలమయమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, మున్సిపల్ కమిషనర్ కే నరసింహు, తాసిల్దార్ పున్నం సత్యనారాయణ, సీఐ తుమ్మలపల్లి శ్రీహరి, లా వారి సిబ్బందితో వరద ప్రాంతాల్లో పర్యటించి అధికారులను అప్రమత్తం చేసి ఈ రెండు రోజులు ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్లలోంచి బయటకు రావద్దని ఎమ్మెల్యే దంపతులు ప్రజలకు సూచించారు. అధికారులు సైతం వర్షపు నీరు చేరుకునే లోతట్టు ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎప్పటికప్పుడు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని వారు కోరారు. ఎమ్మెల్యే వెంట ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాది మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, స్థానిక నాయకులు చల్లగుండ్ల నరసింహారావు,గాది చెన్నారావు, కమల్ భాష, అధికారులు పాల్గొన్నారు.

# మా బాధను పట్టించుకునే నాధుడే లేడా !

**- డ్రైనేజీలు లేక రోడ్డుపై చేరిన వర్షపు నీరు**

**- నీటిలో నిలబడి నిరసన తెలుపుతున్న బీసీకాలనీ వాసులు**

**- నిద్రావస్తలో ఉన్న పంచాయతీ సిబ్బంది**

*వేంసూర్, ఆగస్టు 28, ప్రభాతవార్త:*



మండల కేంద్రమైన వేంసూరులోని బీసీ కాలనీలో డ్రైనేజీలు లేని కారణంగా వర్షానికి రోడ్లువర్షం నీటితో నిండిపోయాయి. నడిచే పరిస్థితి లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గురువారం రోజు ఆ వర్షపు నీటిలోనే నిలబడి కాలనీవాసులు నిరసన తెలిపారు. మమ్మల్ని పట్టించుకునే నాధుడే లేడు అని వాపోతున్నారు. ఎన్నిసార్లు పత్రికల్లో ప్రచురించిన అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదు, వర్షపు నీరు నిలవడంతో అనేక రకాల క్రిమి కీటకాలు, విషసర్పాలు, దోమలు చేరి ప్రజలు రోగాలు బారిన పడుతున్న బీసీ కాలనీవాసులు. నీరు రోడ్డుపై చేరడంతో నడవడానికి కూడా వీలు లేకుండా ఇబ్బంది పడుతున్నారు. డ్రైనేజీలు లేని కారణంగా షేక్. జానీ ఇంట్లోకి వర్షపు నీరు చేరి ఉండలేని పరిస్థితి ఏర్పడింది ఇంటికి తాళం వేసుకొని వేరే ఇంటికి వెళ్లవలసిన పరిస్థితి కలిగింది, తమ బాధను పట్టించుకోవాలని తమ సమస్యలను పరిష్కరించాలని వెంటనే డ్రైనేజీలు, రోడ్లు ఏర్పాటు చేయాలని బీసీ కాలనీవాసులు ప్రభాతవార్త ముందు తమ ఆవేదనను తెలియజేసుకున్నారు.



# రైతుల సొమ్మును కాజేయడమేంటి హనుమంత

-ఇదెక్కడి న్యాయం "వెంకన్న....
-రైతులను ముంచిన బచ్చోడు రైతు ఉత్పత్తిదారుల కంపెనీ చైర్మన్.
-ధర్నా చేసేందుకు సిద్ధమవుతున్న రైతులు...
-విచారిస్తే వెలుగులోకి మరిన్ని అక్రమాలు.

**తిరుమలాయపాలెం, ఆగస్టు 28(ప్రభాత వార్త):**

బోర్డు తిప్పేసిన బచ్చోడు రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్,సభ్యత్వం పేరుతో లక్షల రూపాయలు వసూలు చేసిన విషయం వార్త దిన పత్రికలో ప్రచురితమైన కథనంపై ఇంటెలిజెన్స్ వర్గాలు ఆరా తీస్తున్నాయి.తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు గ్రామంలో రైతుల కష్టార్జితాన్ని పెట్టుబడిగా పెట్టి ప్రారంభించిన బచ్చోడు రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ కి నిర్వాహకునిగా వ్యవహరించిన నాటి చైర్మన్ రైతులకే శఠగోపం పెట్టడంతో రైతులకి అక్కరకు రాకుండా పోయిందని పలువురు రైతులు ఆరోపిస్తున్న విషయం ఇటీవల వార్త దిన పత్రిక ద్వారా వెలుగులోకి వచ్చింది.ఈ నేపథ్యంలో ఇంటెలిజెన్స్ వర్గాలు ఆరా తీయడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. నాబార్డ్ సహకారంతో సాయి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించిన ఉత్పతి దారుల కంపెనీ నిర్వహణకు ఉద్దేశ్య పూర్వకంగానే కనీస అవగాహన లేని కొందరు వ్యక్తులను డైరెక్టర్లుగా నియమించి చైర్మన్ ఆర్థిక కుంభకోణానికి తెరలేపారనే అపవాదు ప్రజల్లో వ్యక్తం అవుతుంది.రైతుల సంక్షేమం కోసం స్థాపించిన రైతు ఉత్పత్తి దారుల కంపెనీని రైతుల కోసం వినియోగించకుండా చైర్మన్ గా ఉన్న వ్యక్తి ఇష్టానుసారంగా సంస్థను నడిపించి మూణ్ణాళ్ల ముచ్చటగా మూత బడేలా చేయడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**నాబార్డ్‌లో ఇంటి దొంగను పట్టేదెవరు..!**

ఇదే సంస్థ ద్వారా రైతులను పూచికత్తుగా పెట్టి నాబార్డ్ ద్వారా పొందిన




లక్షల రూపాయల రుణం సొమ్మును చైర్మన్,కొందరు డైరెక్టర్లతో కలిసి స్వాహా చేశారని పలువురు రైతులు వాపోతున్నారు.దీనికి తోడు బచ్చోడు రైతు ఉత్పత్తి దారుల కంపెనీలో అనేక రకాల ఎరువులు,పురుగు మందులు,విత్తనాలు విక్ర యాలు జరిపే సమయంలో కొందరు రైతులకి ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్ర యించి మోసానికి పాల్ప డ్డారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కంపెనీ ప్రారం భించిన ఏడాది నుండి ఏరోజు కూడా సభ్యత్వ రైతులకి ఆర్థిక లావాదేవీల పై ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఒకరిద్దరు డైరెక్టర్లతో కుమ్మక్కై రైతుల సొమ్మును సొంతానికి వాడుకోవడంతోనే ఉత్పత్తి దారుల కంపెనీ నష్టాలను చవిచూసిందని ఇతర డైరెక్టర్లు ఆరోపణలు చేస్తున్నారు.సొంత లాభం కొంత మానుకుని,పొరుగు వాడికి తోడుపడవోయి అనే సిద్ధాంతాన్ని విస్మరించిన అప్పటి చైర్మన్ రైతుల కష్టార్జితాన్ని గుటకాయ స్వాహా చేసి దేశానికి అన్నం పెట్టే రైతన్నలను నిలువునా ముంచడం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ ఆర్థిక అక్రమాల్లో నాబార్డ్ సహకార సాయి స్వచ్ఛంద సంస్థ సిఈఓ హస్తం ఉందనే అభియోగాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి.రేపో మాపో బాధిత రైతులు సదరు చైర్మన్ ఇంటి ఎదుట ధర్నా చేసే అవకాశం ఉందని సమాచారం.ఇదిలా ఉండగా చైర్మన్ చేసిన ఆర్థిక అక్రమాల నుండి కాపాడాలని హనుమంతుని స్వామితో పాటుగా జిల్లా ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.




## ఇందిరమ్మ ఇళ్ళు పేదలకు గొప్ప వరం

-వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి

**నేలకొండపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త:**



ఇందిరమ్మ ఇళ్ళు పేదలకు గొప్ప వరం అని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. గురువారం మండ్రాజుపల్లి గ్రామం నందు 18 మంది నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ పట్టాలను ఆయన పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఆయన చెప్పారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఆర్.ఐ అల్లం రవికుమార్, జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు నెల్లూరి భద్రయ్య, మామిడి వెంకన్న, నెల్లూరి అప్పారావు, కొమరగిరి హనుమంతరావు, షేక్ హుస్సేన్ బీ, తాటికొండ కన్నయ్య, బొర్రా కృష్ణయ్య, నర్రా పూర్ణచందర్ రావు, వజ్జ శ్రీనివాసరావు, నెల్లూరి భాస్కరరావు, తుమ్మ ఉపేందర్, తోళ్ళ ఉపేందరరావు, యర్రపు బాబు, ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## కాళేశ్వరరావు ఆశయ సాధనకు కృషి చేయాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఏదులాపురం మున్సిపాలిటి, ప్రభాతవార్త:**



మండలంలోని కాచిరాజు గూడెం గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకులు అమరజీవి పొన్నం కాళేశ్వరరావు ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు.పొన్నం కాళేశ్వరరావు మొదటి వర్ధంతి సందర్భంగా కాచిరాజు గూడెం గ్రామంలో అమరుడి స్తూపం,పార్టీ పతాకాన్ని జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పార్టీ మండల నాయకుడు పొన్నం వెంకటరమణ అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో నున్నా మాట్లాడుతూ....కాచిరాజు గూడెం గ్రామంలో పార్టీ అభ్యున్నతికి అన్ని విధాలుగా సహకరించిన వ్యక్తి కాళేశ్వరరావు అన్నారు.కాళేశ్వరరావు ఆశయాలను పుణికి పుచ్చుకున్న ఆయన కుమారుడు పొన్నం మురళీ పార్టీ యువజన సంఘంలో క్రియాశీలకంగా పనిచేస్తుండటం సంతోషకరమన్నారు. కాచిరాజు గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారంలో ముందంజలో ఉంటున్న సీపీఎంను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు.ఈ వర్ధంతి సభలో పాలేరు డివిజన్ సీపీఎం కార్యదర్శి బండి రమేష్,మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు నండ్ర ప్రసాద్,షేక్ బషీరుద్దీన్,మండల నాయకులు నందిగామ కృష్ణ,పొన్నెకంటి సంగయ్య,ప్రతాపనేని వెంకటేశ్వర్లు, చింతల రమేష్,అద్దంకి తిరుమలయ్య,అద్దంకి వేలాద్రి,పొన్నం భాస్కరరావు, ఏలూరు నాగేశ్వరరావు,షేక్ సైదులు,చాంద్ పాషా, కార్తీక్,కాళేశ్వరరావు కుమారుడు పొన్నం మురళీ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వంతెనపై నుంచి దూకి యువకుడి మృతి

**తిరుమలాయపాలెం, ఆగస్టు 28( ప్రభాత వార్త):**

మహబూబాబాద్ జిల్లా,మరిపెడ మండలంలోని వీరారం గ్రామానికి చెందిన సిద్ధముల.ఆదెమ్మ తన చిన్న కుమారుడు మునేష్ (25) మానసిక వ్యాధితో బాధపడుతున్నాడని, తన పెద్ద కొడుకు, కోడలుతో కలిసి మంగళవారం రాత్రి 9గంటల సమయంలో వారి ఆటోలో చిలక్కోయలపాడు గ్రామంలోని ఓ భూత వైద్యుడు వద్దకు తీసుకెళుతున్న క్రమంలో రాకాసి తండా బ్రిడ్జి సమీపానికి రాగానే ఇటీవల కురిసిన వర్షాలకి రోడ్డు గుంతలు ఏర్పడడంతో ఆటో నెమ్మదిగా వెళుతున్న క్రమంలో ఒక్కసారిగా మునేష్ ఆటోలో నుండి కిందకు దిగి వంతెన పై నుండి ఏటిలోకి దూకి ఆత్మహత్య కు పాల్పడినట్లు తెలియజేశారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకుపోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నోటీసులిచ్చి..చేతులు దులుపుకున్నారు

అధికారుల అలసత్వంపై వెల్లువెత్తుతున్న విమర్శలు

**కూసుమంచి, ఆగస్టు 28 (ప్రభాతవార్త) :**





మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో ప్రధాన రహదారి పక్కనే, మాదిగ కుంటకు ఆనుకుని నిర్మిస్తున్న ఓ కళ్యాణ మంటపం యజమానికి ఇటీవల పంచాయతీ కార్యదర్శి నోటీసులు జారీ చేసి, స్వయంగా తానే అందజేసిన విషయం మండల ప్రజలకు విధితమే.. అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడంతో సదరు కళ్యాణ మంటపం యజమాని నోటీసులు ఇస్తే భయపడాలా..? అంటూ అధికారులకు సవాల్ విసురుతున్నాడు.. నోటీసులు తీసుకుని మరలా యథేచ్ఛగా కళ్యాణ మంటపం నిర్మాణ పనులు రోజుకో విధంగా చక్కపెడుతూనే ఉన్నాడు. ఇదంతా గ్రామంలో నిత్యం ఉండే పంచాయతీ కార్యదర్శికి తెలియదా...? అంటే అంతా ఆయన కనుసన్నల్లోనే జరుగుతుందనేది బహిరంగ సత్యం. లేకుంటే సదరు పంచాయతీ కార్యదర్శి నోటీసులు అందజేసి, నిర్మాణానికి సంబంధించి తదుపరి చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యమేంటో అంతుచిక్కని ప్రశ్నఅని గ్రామస్తులు, మండల ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.

**భారీగా ముడుపులు ముట్టాయని గుసగుసలు..?**

కళ్యాణ మంటపం నిర్మాణం చేపడుతున్న సదరు యజమాని పంచాయతీ కార్యదర్శి, ఆ పై అధికారులకు అడిగినంత ముడుపులు ముట్టచెప్పాడని గుసగుసలు మండల వ్యాప్తంగా జోరందుకున్నాయి..? తనకు ఇక అడ్డూఅదుపు చెప్పేవారే లేరని సదరు యజమాని ఇష్టారాజ్యంగా ఏ అనుమతులు లేకున్నా యథేచ్ఛగా కమర్షియల్ నిర్మాణం చేపడుతున్నాడని, ఎవరైనా ఏంటని ప్రశ్నిస్తే తాను కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడినని, పైగా అధికార పార్టీ అండదండలు ఉన్నాయని, అంతా నా ఇష్టం అన్నట్లు వ్యవహరిస్తూ తనపని తాను కానిస్తున్నాడనే ప్రచారం జరుగుతుంది.బఫర్ జోన్, ఎఫ్టీఎల్ తేల్చని ఇరిగేషన్ అధికారులు..నాయకన్ గూడెం గ్రామంలోని మాదిగ కుంట ఆనుకుని నిర్మిస్తున్న కళ్యాణ మంటపం బఫర్ జోన్ పరిధిలో ఉందా, లేదా..అనేది తేల్చాల్సిన నీటిపారుదల శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం కూడా పలు విమర్శలకు తావిస్తుంది. కుంట పరిధి తేల్చి, హద్దులు తేల్చి సదరు యజమానికి ఎన్ఓసీ (నో అబ్జక్షన్ సర్టిఫికెట్) ఇవ్వకుండానే నిర్మాణం పూర్తికావచ్చిందంటే అసలు అధికారులు మండలంలోని చెరువులు, కుంటల పర్యవేక్షణ ఎంతమాత్రం ఉందో ఇట్టే అర్థమవుతుంది.ఇప్పటికైనా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి..ఏ అనుమతులు లేకుండా నాయకన్ గూడెం గ్రామంలో నిర్మిస్తున్న కళ్యాణ మంటపం యజమానిపై కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకుని, అతనికి సహకరిస్తున్న అధికారులందరిపై విచారణ చేపట్టి, చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. అంతే కాకుండా నోటీసులు ఇచ్చి కనీసం అటువైపు కన్నెత్తి చూడని పంచాయతీ కార్యదర్శిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రవీందర్ మృతి సిపిఐ కి తీరని లోటు

**ఏదులాపురం మున్సిపాలిటి, ప్రభాతవార్త:**

జిల్లా కార్యదర్శి దండి సురేష్ కొత్త కొండ రవీందర్ మృతి సిపిఐ కి తీరని లోటని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. గురువారం ఖమ్మం రూరల్ మండలం ఎంవి పాలెం గ్రామంలో ఆయన సంస్మరణ సభను శాఖ సెక్రెటరీ మెట్ల యాదయ్య అధ్యక్షతన నిర్వహించారు. తొలుత అక్కడ ఏర్పాటు చేసిన చిత్రపటానికి జిల్లా, మండల పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దండి మాట్లా డుతూ... పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపులో రవీందర్ సైనికుడిలా ముందుండి నడిచే వాడన్నారు. నిక్కర్సైన కమ్యూనిస్టుగా ఈ ప్రాంతంలో పార్టీ అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశాడని కొనియాడారు. అతని కుటుంబానికి సిపిఐ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధినేని కర్ణ కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు మెడకంటి చిన్న వెంకటరెడ్డి జిల్లా సమితి సభ్యులు యడ్లపల్లి శంకరయ్య ఉన్నం రంగారావు వెంపటి సురేందర్ పగిళ్ల వీరభద్రం మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ మండల సమితి సభ్యులు లింగా వెంకటనారాయణ , పాసంగుల చందర్రావు , బానోతు రామ్మూర్తి ,అజ్మీర జగన్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## తెగిన రాళ్లబంధం నిలిచి పోయిన రాకపోకలు

**నేలకొండపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త:**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన వాయుగుండం తో జోరుగా కురుస్తున్న వర్షాల కారణంగా గురువారం చెరువుమాదారంవల్లభి గ్రామాల మధ్య ఉన్న రాళ్లబంధం వాగు వరద తాకిడికి గుర్రై కొట్టుకుపోయింది. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం నుంచి ముదిగొండ మండలం ఉన్న రాళ్లబంధం వాగు చెరువు ఉధృతి కారణంగా గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షం వలన భారీ వరద వచ్చింది. దీంతో రాళ్లబంధం వాగు చప్టా పూర్తిగా కొట్టుకపోయింది. దీంతో చెరువుమాధారం, వల్లభి, మంగాపురంతండా, రాయగూడెం గ్రామాల కు రాకపోకలు నిలిచిపోయాయి. వీరంతా చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుంది. ఇది ఇలా ఉండగా చెరువుమాధారం చెరువు అలుగుపోస్తుంది. చెరువు మత్తిడిని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వస్తున్నారు. ప్రమాదకరంగా వరద ఉధృతి వస్తున్నందున్న ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. కానీ సంబంధిత అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కనీసం హెచ్చరిక బోర్డులు కూడ ఏర్పాటు చేయలేదు. రాళ్లబంధం వాగు దాటకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదే విధంగా మండలం లోని పలు చెరువులు అలుగులు పోస్తున్నాయి. పంట పొలాలు నీట మునిగి పోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు.

# కొత్తగూడెం రీజియన్‌లో బొగ్గు ఉత్పత్తికి బ్రేక్

**లక్ష, 50, వేల టన్నులు బొగ్గు ఉత్పత్తికి ఆటంకం**

**12 లక్షల20 వేల ఓబికి అంతరాయం**

**సత్తుపల్లిలో 175 మిమీ వర్షపాతం**



**సత్తుపల్లి ఆగస్టు 28 ప్రభాతవార్త**

బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుఫాన్ ప్రభావం మూలంగా గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల ప్రభావం మూలంగా ఓపెన్ కాస్టు గలల్లోకి నీరు చేరటంతో కొత్తగూడెం సింగరేణి రీజియన్ పరిధిలోని మూడు డివిజన్లో బొగ్గు ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది. బుధ, గురు, రెండు రోజులు పాటు ఎడతెరపి లేకుండా కురిసిన వర్షం వల్ల ఎగువ ప్రాంతాలు నుంచి ఓపెన్ కాస్ట్ గనుల్లోకి భారీగా వర్షపు నీరు రావటంతో కొత్తగూడెం సింగరేణి రీజియన్ పరిధిలో కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు, డివిజన్ల పరిధిలో లక్ష ,50, వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి తీవ్ర ఆటంకం కలగగా, 12 లక్షల 20వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్( ఓబి) గే తీవ్ర అంతరాయం ఏర్పడినట్లు సింగరేణి అధికారులు పేర్కొంటున్నారు. కొత్తగూడెం రీజియన్ పరిధిలోని కొత్తగూడెం డివిజన్లోని, సత్తుపల్లి జేవిఆర్ఓసి కిష్టారం ఓపెన్ కాస్టు గనులలో రెండు రోజులు పాటు కురిసిన భారీ వర్షాలకు వంద మెల్లి మీటర్ల వరకు భారీ వర్షం కురవడంతో ఈ గనుల్లోకి నీరు చేరి ఇక్కడ లక్ష టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోగా, ఐదు లక్షల 20వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బార్డెన్ కు అంతరాయం ఏర్పడింది. అలాగే మణుగూరు డివిజన్లో పీకే ఓసి, ఎంఓసి, కెపియుజి, గనులలో వర్షపు నీరు చేరటంతో రెండు రోజులలో ఈ గనులలో 64 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది, ఆరు లక్షల క్యూబెక్కు మీటర్ల ఓవర్ బర్డేనుకు తీవ్ర అంతరాయం ఏర్పడింది,. అలాగే ఇల్లందు డివిజన్లో కోయగూడెం ఓసి లో రెండు రోజులు పాటు కురిసిన భారీ వర్షానికి గనిలో నీరు చేరటం వల్ల 18 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోగా, లక్ష క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్, (ఓబి ) కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.,. గత రెండు రోజులు పాటు కురిసిన ఈ భారీ వర్షాల వల్ల సత్తుపల్లి పట్టణంలో 175 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలుపుతున్నారు. ఈ వర్షాకాలం సీజన్లో ఈ రెండు రోజులు పాటు కురిసిన వర్షం ఎప్పుడు కురవలేదని అధికారులు పేర్కొంటున్నారు. గనుల్లోకి వర్షపు నీరు చేరటంతో బొగ్గు రవాణా చేసే వాహనాలు ఎక్కడ అక్కడ నిలిచిపోయాయి. గనుల్లో చేరిన వర్షపు నీరును పెద్ద పెద్ద పైపులు సహాయంతో నీటిని బయటికి తోడే ప్రయత్నంలో ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్లు జేవిఆర్, కిష్టారం, ప్రాజెక్టు అధికారులు ఎన్విఆర్ ప్రహ్లాద్, ఎంవి నరసింహారావులు గురువారం ప్రభాతవార్తకు తెలిపారు.



## గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో పెరుగుతున్న గోదావరి నది నీటి ప్రవాహం**

**- అత్యవసరమైతే వెంటనే 100 కు ఫోన్ చేయండి**

**: ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 28 – ప్రభాతవార్త:**

ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నది. కావున గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ ఇతర శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతుందని తెలియజేశారు.అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని సూచించారు.ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని తెలిపారు.ఉధృతంగా ప్రవహిస్తున్న చెరువులు, వాగులు, వంకల వద్దకు వీడియోల కోసం,సెల్ఫీల కోసం వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు. వాహనదారులు ప్రయాణాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఎవరైనా విపత్కర పరిస్థితుల్లో ఉంటే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.



## ఏరియా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జి.ఎం తో సమావేశం

**రుద్రంపూర్, ఆగస్టు 28 – ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన స్ట్రక్చర్ కమిటీలో ఏరియాలో ఉద్యోగుల పలు సమస్యలు పరిష్కరించాలని జిఎం శాలెం రాజు, ఏరియా అధికార బృందంతో ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్, ఐఎన్టీయూసీ బృందం సమావేశంలో పాల్గొన్నారు. ఐఎన్టియుసి స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలు రుద్రంపూర్ సివిల్ డిపార్ట్మెంట్లో క్యాంటీన్ సౌకర్యం కల్పించాలని, జే.వి.ఆర్ ఓసి లో డీజిల్ ట్యాంకర్లు స్టోర్ కు వెళ్లే మార్గం ఏర్పాటు, పి.వి.ఎన్ కాలనీలో సీసీ కెమెరాలు, మెయిన్ డోర్లకు కొత్త లాకింగ్ సదుపాయం ఏర్పాటు, జే.వి.ఆర్ ఓసిలో డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను జీ.కే ఓసి కి పంపించాలని, నూతనంగా కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగంలో చేరే పిల్లలని ఏరియా వీ.టీ.సీ లోనే ట్రైనింగ్ ఇప్పించాలని, ఏరియా వర్క్ షాప్ లో క్యాంటీన్, స్టేజ్ ఏర్పాటు, మ్యాన్ వే దగ్గర షెడ్ నిర్మాణం, అత్యధికంగా కోల్ డిస్పాచ్ చేసిన జె.వి.ఆర్ సిహెచ్పి ఉద్యోగులకు స్పెషల్ గిఫ్ట్ ఇవ్వాలని, ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఫోర్ మెన్లు, ఇతర డెసిగ్నేషన్లకు సంబంధించిన ఉద్యోగులకు యాక్టింగ్ బత్యం చెల్లించాలని, కొత్తగూడెం నుండి సత్తుపల్లి వెళ్లే ఉద్యోగులకు ప్రగతి వనం వద్ద వెహికల్ షెడ్ ఏర్పాటు చేయాలని, రుద్రంపూర్ డిస్పెన్సరీలో ఉద్యోగులకు ప్లేడే లు ఇప్పించుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై జీఎం సానుకూలంగా స్పందించారని చెప్పారు.

# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు**

**కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ నెం. 1077 ఏర్పాటు**

**9063211298 టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో**

**రామకృష్ణాపురం చెరువు వరద ప్రవాహాన్ని పరిశీలించిన కలెక్టర్**





**చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 28**

భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మండల పరిధిలోని రామకృష్ణాపురం చెరువు అలుగు పారి, ఉధృతితో ప్రవహిస్తు ఖమ్మం!! బోనకల్ ప్రధాన రహదారి లోని ధంసలాపురం వద్ద గురువారం వరద ప్రవాహాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాహనాల రాకపోకలు, ప్రజలు బ్రిడ్జ దాటకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మట్లాడుతూ అధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అధికారులు పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ పని చేయాలని అన్నారు. అధికారులు సమన్వయంతో వర్షం, వరదను అంచనా వేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్లు 1077, వాట్సాప్ టోల్ ఫ్రీ నెంబర్ 9063211298 లను వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించేందుకు ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో స్థానికంగా కురుస్తున్న వర్షాలకు చెరువులు అలుగులు పారే అవకాశం ఉందని, ప్రజలు స్వీయ జాగ్రత్తలు పాటించాలని సూచించారు.వర్షాల సమయం కాబట్టి రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని అన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు, వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని, దీనికి సంబంధించి తహసీల్దార్లు, ఎంపిడిఓలు, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.


**విలేకరులు కావలెను**

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

ఖమ్మం జిల్లా : ఖమ్మం క్రైం, ఖమ్మం రూరల్, మున్సిపాలిటీ, ఏన్కూర్

భద్రాద్రి కొత్తగూడెం : జూలూరుపాడు, సుజాతనగర్, టేకులపల్లి

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం

రీజినల్ మేనేజర్

సెల్ : 8008003364

## కామేపల్లిలో ఘనంగా గణేష్ ఉత్సవాలు

**కామేపల్లి,ఆగస్టు 28 ప్రభాత వార్త:**



కామేపల్లి ఎంపీ సెంటర్ లో వినాయక చవితి వేడుకలు భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యా యి.ఉత్స వ కమిటీ సభ్యులు, భక్తులు కలిసి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించా రు.కుడుములు,ఉండ్రాళ్ల వంటి నైవేద్యాలను గణనాథు డికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో మహంకాళి రామనరసింహం, మహంకాళి వినయ్,గొట్టుపర్తి శివాజీ, కోటగిరి రాము, నాగు బండి హనుమంతరావు,ఆర్ఎంపి బి.నరసింహారావు,నాగు బండి సాయి, మాజీ సర్పంచ్ అజ్మీర హరినాయక్, దమ్మాలపాటి శివాజీ, బండి శ్రీనివాసరావు, గాదె నాగయ్య,కేశగాని నాగయ్య,ఖాజా, గణేష్ ఉత్స వ కమిటీ సభ్యులు, అవధూతేంద్ర భక్తమండలి సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మనోజ్ చిత్రపటానికి, ఎమ్మెల్యే, పలు పార్టీ నాయకులు ఘన నివాళి

**కొణిజర్ల ఆగస్టు 28 ప్రభాత వార్త:**

మండల పరిధిలోని చిన్నగోపతి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, సామాజిక సేవా కార్యకర్త పగడాల నాగేశ్వరరావు(నగేష్) కుమారుడు మనోజ్ కుమార్ గత ఏడు రోజుల క్రితం మృతి చెందిన విషయం విధాతమే.మనోజ్ కుమార్ మృతి చెందిన విషయం తెలుసుకున్న స్థానిక వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, డిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం చిన్నగోపతి గ్రామానికి చేరుకొని మనోజ్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతికి గల కారనాలు అడిగి తెలుసుకున్నారు.మనోజ్ కుమార్ యుక్త వయసు లో చనిపోవడం బాధాకరమని వారు అభిప్రాయ పడుతూ మనోజ్ కుమార్ తల్లిదండ్రులు పగడాల నగేష్ వనజాక్షి లను ఓదార్చి ధైర్యంగా ఉండాలనీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.నగేష్ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రవతి,మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ సతీమణి మంజుల,డిసిసిబి డైరెక్టర్,గొర్రెల కాపరుల సహకార సంఘం ఉమ్మడి ఖమ్మంజిల్లా మాజీ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, మాజీ ఎంపీపీలు ఎర్ర బాబు గోసు మధు,గూదె భద్రయ్య, చిత్తారి సింహాద్రి యాదవ్,కొనిజర్ల మండలం మాజీ జెడ్పిటిసి పోట్ల కవిత శ్రీనివాసరావు,దొండపాటి రమేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే నారాయణరావు,కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నం మల్లేశం,కార్యదర్శి పగడాల మధు,వైరామార్కెట్ కమిటీమాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య,సొసైటి చైర్మన్ చెరుకుమల్ల రవి, డైరెక్టర్ పొట్లపల్లి శ్రీనివాసరావు,మాయల గంగయ్య తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తాతా సుధాకర్, నర్రి మారయ్య,దొడ్డి సాంబయ్య,అఖిలభారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులుచిలకల వెంకట నరసయ్య యాదవ్, యూత్ అధ్యక్షులు చిత్తారి సింహాద్రి యాదవ్, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కబిడ మురళి మాజీ అధ్యక్షులు తుప్పత్తి మల్లికార్జున్ రావు,మూడుముంతల గంగరాజు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కోసూరు శ్రీనివాసరావు, పొట్లపల్లి శేషగిరి,ఎస్కె మస్తాన్, రైతు సంఘం నాయకులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచులు పొట్లపల్లి జీడయ, సవల ముత్తయ్య,జిల్లా మహేష్, డాక్టర్ బోయినపల్లి శ్రీనివాసరావు, కోవిన్ని గోపాలరావు, అంజయ్య,మాజీ ఉప సర్పంచ్ లు బండారు మల్లయ్య, సవల లాలయ్య,దేరంగుల లక్ష్మయ్య,భద్రయ్య,రాయల నాగేశ్వరావు,మాజీ వార్డ్ మెంబర్ కొమ్ము జయపాల్,సవల నాగేశ్వరరావు,బండారు కృష్ణ, కందిబండ రామారావు,తడికమళ్ళ కాటయ్య,హనమయ్య ఆదినారాయణ,సాంబయ్య జూనియర్ మహేష్,గూదె ఏకేశ్వరరావు,తిరుపతిరావు, అనిల్, ప్రముఖులు హాజరైన వాళ్ళ అర్పించారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎస్సై రామారావు**

**వైరా ఆగస్టు 29 ప్రభాతవార్త:**

కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వైరా ఎస్సై పి రామారావు అన్నారు.గురువారం వైరాలోని లోతట్టు ప్రాంతాలు అయినా రాజీవ్ నగర్ కాలనీ,ఇందిరమ్మ కాలనీ ప్రాంతాలను మున్సిపల్ సిబ్బందితో కలిసి ఎస్సై రామారావు పర్యటించారు.లోతట్టు వరద ప్రవాహం పక్కన ఉన్న కుటుంబాలను అక్కడ నుంచి తరలించారు.వరద ప్రవాహం పెరిగితే పునరావస కేంద్రానికి తరలించే విధంగా ఏర్పాట్లు కూడా చేశారు.వైరా మండలం స్నానాల లక్ష్మి పురం,ముసలమడుగు గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వర్షాలు ఇదేవిధంగా కురిస్తే వరద ప్రభావం పెరిగి రిజర్వాయర్ అలుగుల ద్వారా వైరా నది ఉధృతంగా ప్రహరించే ప్రమాదం ఉందని,ఎప్పటికప్పుడు ప్రజలు వరద ప్రవాహాన్ని గమనిస్తూ ఉండాలని ఆయన తెలిపారు.నీటి ప్రవాహం వద్దకు వెళ్లినవారు నీటిలో దిగి ప్రమాదాలకు గురి ఆవద్దని ఆయన సూచించారు.

## కొత్త లింగాలలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటన

- గణపతి మండపాల వద్ద ప్రత్యేక పూజలు
- కేజీబీవీలో నూతన భవన నిర్మాణాలకు శంకుస్థాపన
- పండితాపురం గ్రామ లబ్ధిధారులకు ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు అందజేత

**కామేపల్లి, ఆగస్టు 28 ప్రభాత వార్త:**



కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలో గణపతి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ధ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.పాత లింగాలలోని కామేపల్లి కస్తూ రిబా గాంధీ బాలికల విద్యాల యంలో నూతన అదనపు భవన నిర్మాణాలకు శంకుస్థాప న చేశారు.రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి నివాస గృహంలో పండి తాపురం గ్రామ లబ్ధిధారులకు ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు అందజేశారు.కామేపల్లి రైతు వేదికలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ద్రృష్ట్యా అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహా రెడ్డి,మార్కెట్ కమిటి డైరెక్టర్ మాళోత్ బావుసింగ్, సొసైటి చైర్మెన్ లు పుచ్చకాయల వీరభద్రం,ధనియాకుల హనుమంతరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాల పాటి సత్యనారయణ, సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ మాళోత్ సరిరాం నాయక్,డి.రామక్రిష్ణ,వి.సైదులు, ఉపేందర్,బాబు,మద్దిన్ని రమేష్ బాబు,చల్ల మల్లయ్య, ఇట్టా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి కూలిపోయిన గైడ్ వాల్ పూర్తిగా తొలిగించి మరల నాణ్యత తో నిర్మించాలి

**వైరా రూరల్ ఆగస్టు 29 ప్రభాతవార్త:**



వైరా రిజర్వాయర్ ఆధునికీకరణ పనులు గైడ్ వాల్ మరోసారి విప్పలమడక గ్రామం పారుపల్లి అన్నపూర్ణ కళ్యాణమండపం ఎదురుగా 50 మీటర్ల కూలిపోయింది అని ఆధునీకరణ పనుల్లో భాగంగా నిర్మాణం చేసిన గైడ్ వాల్ పూర్తిగా తొలిగించి నాణ్యత తో నిర్మించాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. గురువారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రెండవసారి కూలిన గైడ్ వాల్ పరిశీలన చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైరా ఆధునికీకరణ రెండవ దశ పనులు కు 42 కోట్ల రూపాయలు మంజూరు చేసింది పనులు వర్ష కాలంలో చేయుట తోపాటు కనీసం ఐరన్ లేకుండా కేవలం సిమెంట్,కంకర కాంక్రీట్ వేయడం వల్ల గతం లో వంద మీటర్ల,మరల 50 మీటర్ల దూరం కూలిపోయింది. మరికొన్ని చోట్ల కాంక్రీట్ బీటలు వారిన పరిస్థితి నెలకొంది అని గైడ్ వాల్ పూర్తిగా తొలిగించి మరల నాణ్యత తో నిర్మించాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు పారుపల్లి కృష్ణారావు తుమ్మల జాన్ పాపయ్య, రైతు సంఘం మండల అధ్యక్షులు మేడా శరబంధి, సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు,కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు రైతులు పాల్గొన్నారు..

## 30 తేదీన కోటమైసమ్మ తల్లి జాతర దుకాణాల వేలం

**కారేపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త:**

దసరా సందర్భంగా పెద్ద ఎత్తున జరిగే ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి జాతరలో దుకాణాల ఏర్పాటుకు వేలం పాటను ఈనెల 30 వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త డాక్టర్ పర్సా పట్టాభిరామారావు,ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు తెలిపారు.దేవదాయశాఖ కమీషనర్ ఉత్తర్వులు అనుసరించి జాతరలో కొబ్బరికాయలు,పూజసామాగ్రిఅమ్మకొనే లైసెన్స్ హక్కు వేలం పాటను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.11 రోజుల పాటు కాలపరిమతి గాను వేలంలో పాల్గనువారు లక్ష రూ.ప్రధమ ధరావతు సొమ్ము చెల్లించి పాటలో పాల్గనాలన్నారు. హెచ్చుపోటదారులకు ౘలెసెన్స్ హక్కులు కల్పించటం జరుగుతుందన్నారు.బహిరంగ వేలం ను ఆలయ ప్రాంగణంలో 30వ తేది ఉదయం 11 గంటలకు దేవదాయశాఖ ఉన్నతాధికారుల సమక్షంలో ప్రారంభించటంజరుగుతుందన్నారు.

## వరద నీట మునిగిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

**పట్టణ బిఆర్ఎస్ నేతలు డిమాండ్**

**నేలకొండపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త:**

ఇటీవల జోరుగా కురుస్తున్న వర్షాల వలన వరద నీటి ప్రవాహం ముంపుకు గురైన పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని నేలకొండపల్లి పట్టణ బిఆర్ఎస్ కమిటీ నాయకులు, పట్టణ బిఆర్ఎస్ యూత్ కమిటీ నాయకులు డిమాండ్ చేసారు. ఈ మేరకు గురువారం నేలకొండపల్లి మండల తాహసీల్దార్ కార్యాలయం నందు డీటీ కే. నరసింహారావు వారు వినతి పత్రం అందజేసారు. అంతకు ముందు వర్షపు నీటికి ముంపుకు గురైన పంట పొలాలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు ఎండి. వాజిద్ ,పట్టణ కార్యదర్శి కుమ్మరికంట్ల పుల్లయ్య, పట్టణ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు పగిడికత్తుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా విడుదల

**నేలకొండపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త:**

నేలకొండపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గురువారం ఓటర్ల జాబితాను ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాసరావు విడుదల చేసారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ వార్డుల వారీగా ఓటర్ల జాబితాను విడుదల చేసినట్టు ఆయన చెప్పారు. పనివేళలో ఓటర్ ల జాబితాను ఓటర్లు చూసుకునవలసిందిగా ఆయన కోరారు. అనంతరం ఓటర్ల జాబితాను గ్రామపంచాయతీ నోటీస్ బోర్డులో ఉంచారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ పంచాయతీ సిబ్బంది అప్పారావు, మామిడి వెంకటేశ్వరరావు, దేవరశెట్టి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 60 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ లో చేరిక

**నేలకొండపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త:**



రాయగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 60 కుటుంబాలు గురువారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ ఆయన పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఏఎంసీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా,మండల కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, నంబూరి రామారావు, కొర్లకుంట నాగేశ్వరరావు, కోసూరి సత్యనారాయణ, బోయిన కృష్ణయ్య, బైరు లక్షీ మ్నారాయణ,నంబూరి నరేందర్, లక్కా తిరపయ్య, బోయిన బ్రహ్మం,తీగ సురేష్, సూరేపల్లి ప్రేమ్ కుమార్, సూరేపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

**కామేపల్లి, ఆగస్టు 28 ప్రభాత వార్త :**

రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలం మర్రిగూడెం గ్రామం వద్ద గురు వారం చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. రఘునాథపాలెం మండలం పంగిడి గ్రామానికి చెంది బానోతు రవి మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తూ ఎదురుగా వస్తున్న వాహనం ను తప్పించపోయి అదుపు తప్పి ఫల్టీ కొట్టడంతో గాయపడ్డాడు. గాయపడిన అతనిని చికిత్స నిమిత్తం స్థానికులు 108లో ఖమ్మం వైద్యశాలకు తరలించారు.